# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ — జన శ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 01 సంచిక : 273, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -03 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## రాష్ట్రపతిపై అనుచిత వ్యాఖ్యలు..
## సోనియా గాంధీపై కేసు నమోదు



పట్నా: కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మరోమారు చిక్కుల్లో పడ్డారు. ఆమె రాష్ట్రపతి ద్రౌపది ముర్మును 'పేద మహిళ' అని అభివర్ణించినందుకు బీహార్‌లోని ముజఫర్‌పూర్‌లో ఆమెపై పోలీసు కేసు నమోదైంది. సుధీర్ ఓజా అనే న్యాయవాది సీజీఎం కోర్టులో ఈ ఫిర్యాదు దాఖలు చేశారు. దీనిని కోర్టు స్వీకరించగా, ఈ కేసు ఫిబ్రవరి 10న విచారణకు రానుంది. ఈ కేసులో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ , కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రాలను కూడా సహ నిందితులుగా పిటిషనర్ పేర్కొన్నారు.

## మళ్లీ మాదే విజయం..
## ఓటమి భయంతో బీజేపీ గూండాయిజం : కేజ్రీవాల్



వివరాలు 2లో..

న్యూఢిల్లీ : : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల లో మళ్లీ విజయం తమదేనని ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ అన్నారు. ఆప్ చారిత్రాత్మక విజయం దిశగా దూసుకెళ్తుండగా.. బీజేపీ పరిస్థితి రోజురోజుకు దిగజారిపోయిందని ఎద్దేవా చేశారు. ఓటమి భయంతో బీజేపీ నేతలు ఢిల్లీలో గూండాయిజం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలపై దాడులు చేస్తున్న బీజేపీ శ్రేణులపై చర్యలు తీసుకోకుండా పోలీసులకు ఆదేశాలు వెళ్లాయని కేజ్రీవాల్ విమర్శించారు. ఢిల్లీలో ఈ విధమైన ఎన్నికలను ప్రజలు ఇంతకుముందు ఎప్పుడూ చూడలేదని కేజ్రీవాల్ అన్నారు.

# రూ.30 వేలు తీసుకొని రేషన్ బియ్యం ఆటో వదిలేసారు....



పొన్నూరు ఫిబ్రవరి 2. జనం రిపోర్టర్: పారదర్శక పాలనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసి మాఫియా కార్యకలాపాలపై రాష్ట్రవ్యాప్తంగా ఉక్కు పాదం మోపుతుంది . అక్రమ కార్యకలాపాలపై క్షేత్రస్థాయి లో అధికారులను అప్రమత్తం చేసి ఎక్కడిక్కక్కడ కళ్లెం వేస్తూ సుపరిపాలన చేస్తుంది. పొన్నూరు ప్రాంతంలో అక్రమ రేషన్ యధావిధిగా ప్రధాన రహదారుల్లో తరలిపోతున్న ప్రధానంగా పోలీసు వ్యవస్థ చూసి చూడనట్లు వ్యవహరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తుంది. అందుకు నిదర్శనం గత శుక్రవారం 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను మామిళ్ళపల్లి అడ్డరోడ్డు వద్ద అందిన సమాచారం మేరకు ఆటో ను రూరల్ పోలీసులు స్టేషన్ కు తరలించారు. ఇక్కడే అసలు ట్విస్ట్ మొదలైంది. అక్రమ రేషన్ దందాపై ఉక్కు పాదం మోపి అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న ఈ తరుణంలో ఆటోను స్టేషన్ కు తరలించి రూ. 30 వేల బేరం కుదుర్చుకొని రేషన్ బియ్యం ఆటోను వదిలిపెట్టిన ఘటన పొన్నూరులో సంచలనం విమర్శలు గుప్పుమన్నాయి. శుక్రవారం రేషన్ బియ్యం ఆటోను స్టేషన్ కు తరలించి మధ్యవర్తుల ద్వారా ఎస్ఐ కిరణ్ బాబు రూ.30 వేల బేరం కుదుర్చుకొని వదిలేశారు. విలేకరులు వెళ్లి విచారించిన పొంతన లేని సమాధానాలు చెప్పి అవి నూకలు బండి అని అందుకే వదిలేశాను అని నింపాదిగా సమాధానం చెప్పటంపై పలు అనుమానాలకు తావిచ్చాయి. ఒక్క రేషన్ బియ్యం మే కాక పలు కేసులలో కూడా బాధితులపైనే కేసులు బనాయిస్తామని బెదిరించిన సందర్భాలు ఈ స్టేషన్లో కోకొల్లలు.. స్థానికంగా ఫిర్యాదు చేస్తే న్యాయం జరగదని బాధితులు జిల్లా ఎస్పీ ఆశ్రయించటం జరుగుతుంది. స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అధికారి 2000-2015 సంవత్సరములో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి మునిపల్లె వ్యాపారి దగ్గర అక్రమ వసూళ్లకు పాల్పడి సస్పెండ్ అయిన ఘన చరిత్ర ఉండటం గమనార్హం.. రూరల్ పోలీస్ స్టేషన్ పై మరికొన్ని వాస్తవ కథనాల విశ్లేషణ రేపటి సంచికలో ప్రచురిస్తాం...

## భూమి దిశగా దూసుకువస్తున్న ఫుట్ బాల్ మైదానం కంటే పెద్ద ఆస్టరాయిడ్.. నాసా ఏం చెబుతోందంటే...!



2

- భూమి వైపుకు దూసుకువస్తున్న 130 %-% 300 అడుగుల పొడవు గల గ్రహశకలం
- 2024 డిసెంబర్ 27న నాసాకి చెందిన అస్టరాయిడ్ టెర్రెస్ట్రియల్ ఇంపాక్ట్ లాస్ట్ అలర్ట్ సిస్టం ఈ గ్రహ శకలాన్ని గుర్తించిన వైనం
- ఈ గ్రహ శకలం భూమిని ఢీకొట్టే ఛాన్స్ ఒక్క శాతమేనని చెప్పిన నాసా శాస్త్రవేత్తలు

## రాష్ట్రపతి భవన్ లో మోగనున్న పెళ్లి బాజాలు..
## భవన్ చరిత్రలోనే తొలిసారి



2

- ఉద్యోగి వివాహానికి ప్రత్యేక అనుమతిచ్చిన ప్రెసిడెంట్ ముర్ము
- ఈ నెల 12న రాష్ట్రపతి భవన్ పీఎస్ వో పూనమ్ గుప్తా వివాహం
- వరుడు సీఆర్ పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అవనీశ్ కుమార్
- మదర్ థెరిస్సా క్రౌన్ కాంప్లెక్స్‌లో వివాహ వేడుకలు

## తెలుగుమ్మాయి త్రిష ఆల్ రౌండ్ షో...
## ఐసీసీ అండర్-19 వరల్డ్ కప్ విజేత టీమిండియా



2

మలేసియాలో ఐసీసీ అండర్-19 మహిళల టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో టీమిండియా ఐ దక్షిణాఫ్రికా 9 వికెట్ల తేడాతో నెగ్గిన భారత అమ్మాయిలు

# కడపలో మహానాడు వెనక భారీ స్ట్రాటజీ

- గడపలో మే 27, 28, 29 తేదీలలో మూడు రోజుల పాటు మహానాడు
- వైసీపీ విషయంలో బహుముఖమైన రాజకీయాన్ని ప్రయోగిస్తున్నారు
- వైసీపీకి ఈ రోజుకీ 40 శాతం ఓటు షేర్ ఉంది
- ఈసారి ప్రభుత్వంలోకి వస్తూనే డే వన్ నుంచి చంద్రబాబు తనదైన శైలిలో ప్రయత్నం
- గతంలో చేసిన పొరపాట్లు ఈసారి చేయకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నారు



2లో

అమరావతి : ప్రత్యర్ధిని బలహీనంగా ఉన్నపుడే వెన్ను విరచాలి. అవకాశం ఉన్నపుడే శత్రు శేషం లేకుండా చేసుకోవాలి. ఈ విషయాలు రాజకీయాల్లో అపర చాణక్యుడిగా పేరు గడించిన చంద్రబాబుకు తెలియనివి కావు. అందుకే ఆయన తన పాలన మీద ఒక వైపు ఫోకస్ పెడుతూ మిగతా..2లో

## 4న తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం..
## కులగణన నివేదికపై చర్చ



హైదరాబాద్ : గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం జెట్ స్పీడ్‌తో కదులుతోంది. కీలకమైన బీసీ రిజర్వేషన్లను తేల్చే అంశాన్ని చివరి అంఖానికి చేరింది. ఫిబ్రవరి 4న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. కులగణన నివేదికపై చర్చించనుంది కేబినెట్. అదేరోజు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది.సభలో కులగణన నివేదికపై స్వల్పకాలిక చర్చ నిర్వహిస్తారు. ఇప్పటికే కేబినెట్ సబ్‌కమిటీకి కులగణణ నివేదిక అందింది. మిగతా..2లో

## కేంద్ర బడ్జెట్ పై మండిపడ్డ మాజీ మంత్రి బొత్స



2

- బీహార్ కు భారీగా లబ్ధి.. మరి ఏపీకి ఏమిచ్చిందని ప్రశ్న
- టీడీపీకి రాజకీయ ప్రయోజనాలే తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవంటూ విమర్శ
- రాష్ట్రంలో కూటమి సర్కారు ఉన్నా, అందులో టీడీపీకి పదహారు మంది ఎంపీలు ఉన్నా నిధులు తీసుకురాలేకపోయారని మండిపాటు

## సామాజిక న్యాయం కోసమే ఈ సర్వే: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



2

- తెలంగాణలో కులగణన సర్వే
- మంత్రివర్గ ఉపసంఘానికి సర్వే నివేదిక సమర్పించిన ప్రణాళిక సంఘం
- రాహుల్ ఆశయం మేరకు కులగణన సర్వే చేపట్టామన్న ఉత్తమ్ కుమార్
- దేశంలో ఎక్కడా ఇటువంటి సర్వే జరగలేదని వెల్లడి

## వికసిత్ భారత్ 2047 విజన్ కల సాకారానికి ముందడుగు పడింది: కిషన్ రెడ్డి



2లో

హైదరాబాద్ : "కేంద్ర బడ్జెట్ 2025-26లో ప్రగతిశీల మరియు దూరదృష్టితో కూడిన ప్రకటనల కోసం గౌరవనీయులైన ఆర్థిక మంత్రికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మైనింగ్ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న ఆరు డొమైన్‌లలో పరివర్తనాత్మక సంస్కరణలను ప్రారంభించడం ఈ బడ్జెట్ లక్ష్యం అని గౌరవనీయ ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఉద్ఘాటించారు. రాబోయే ఐదేళ్లలో మన ప్రపంచ పోటీ తత్వాన్ని బలోపేతం చేస్తూ ఇంధన పరివర్తన, స్థిరమైన అభివృద్ధి వైపు భారత్ అడుగులు వేస్తుం దనడానికి ఈ బడ్జెట్ సూచిస్తుందన్నారు.

# కేసీఆర్ వర్సెస్ రేవంత్ : వస్తున్నా...చూసుకుందాం !

## కేసీఅర్ జనంలోకే వస్తారా లేక అసెంబ్లీకి కూడా వస్తారా..

2లో

- నేను వస్తే మామూలుగా ఉండదు అంటూ పొలిటికల్ టీజర్
- తెలంగాణా ప్రజల కోసం ప్రజా క్షేత్రంలోకి దిగుతున్నా: కేసీఆర్
- కేసీఆర్ కి ధీటైన కౌంటర్ ఇచ్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఏడు లక్షల కోట్ల దాకా అప్పులు చేసిన ఘనత కేసేఅర్ కే చెల్లింది అని విమర్శించారు
- తెలంగాణా రాజకీయాల్లో ఆయన తమ మార్క్ మళ్ళీ చూపించాలని భావిస్తున్నారు



హైదరాబాద్ : తెలంగాణా రాజకీయాల్లో ఇపుడు రసవత్తరమైన ఘట్టానికి తెర లేస్తోంది. దాదాపుగా ఏడాదిన్నర కాలంగా మౌనంగా ఉన్న బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఅర్ నేను వస్తునా అని బిగ్ సౌండ్ చేశారు. నేను వస్తే మామూలుగా ఉండదు అంటూ పొలిటికల్ టీజర్ వదిలారు. నేను వస్తే దబిడ దిబిడే అంటూ రీ సౌండ్ చేశారు. తెలంగాణా ప్రజల కోసం మిగతా..2లో

# రాష్ట్రపతిపై అనుచిత వ్యాఖ్యలు.. సోనియా గాంధీపై కేసు నమోదు

మొదటి పేజి తరువాయి

వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోనియా గాంధీ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అవమానించడానికి ప్రయత్నించారని పిటిషనర్ సుధీర్ పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగం అనంతరం సోనియా గాంధీ రాష్ట్రపతిపై చేసిన వ్యాఖ్య చాలా అభ్యంతరకరంగా ఉంది. రాష్ట్రపతి ఒక మహిళ అని, గిరిజన సమాజం నుండి వచ్చారని, ఆమెపై ఈ వ్యాఖ్య అభ్యంతరకరమని ఓజా పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం తర్వాత సోనియా గాంధీ పాత్రికేయులతో మాట్లాడుతూ 'చివరికి ఆ పేద మహిళ అలసిపోయింది' అని అన్నారు. అదే సమయంలో రాహుల్ గాంధీ రాష్ట్రపతి ప్రసంగాన్ని బోరింగ్‌గా అభివర్ణించారు. కాగా సోనియా చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపాయి. సోనియా వ్యాఖ్యలను బీజేపీ ఖండించింది. ఇది దురదృష్టకర, అవమానకర వ్యాఖ్య అని రాష్ట్రపతి భవన్ పేర్కొంది. సోనియా గాంధీ వ్యాఖ్యపై ప్రధాని మోదీ మాట్లాడుతూ నేడు దేశం మరోసారి కాంగ్రెస్ రాజకుటుంబ అహంకారాన్ని చవిచూసిందని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించారు. అభివృద్ధి చెందిన భారతదేశం సాధించిన విజయాలు, దార్శనికత గురించి ఆమె దేశ ప్రజలకు తెలియజేశారు. హిందీ ఆమె మాతృభాష కాదు, అయినప్పటికీ ఆమె చాలా చక్కగా మాట్లాడారు. కానీ కాంగ్రెస్ రాజకుటుంబం ఆమెను అవమానించడం ప్రారంభించింది. ఇది దేశంలోని గిరిజన సోదరసోదరీమణులకు అవమానకరం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# మళ్లీ మాదే విజయం.. ఓటమి భయంతో బీజేపీ గూండాయిజం : కేజ్రీవాల్

మొదటి పేజి తరువాయి

బీజేపీ గూండాయిజానికి వ్యతిరేకంగా అందరం ఏకం కావాల్సిన అవసరం ఉందని ఢిల్లీ ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ గూండాయిజాన్ని దేశం దృష్టికి తెచ్చేందుకు ప్రత్యేక హ్యాష్‌ట్యాగ్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ లేదా అధికార యంత్రాంగం దాడులు చేసినా, వేధింపులకు గురిచేసినా ఈ హ్యాష్‌ట్యాగ్ ద్వారా సమాచారం ఇవ్వాలని కేజ్రీవాల్ కోరారు. మీకు జరగకపోయినా ఏదైనా ఘటన మీ దృష్టికి వస్తే 'అమిత్ షా గుండాగిరి హ్యాష్‌ట్యాగ్'ను వాడి తమకు సమాచారం ఇవ్వాలని కేజ్రీవాల్ సూచించారు. పోలీసులు మీతో తప్పుగా వ్యవహరించినా, అధికారులు లేదా బీజేపీ నేతలు మిమ్మల్ని వేధింపులకు గురిచేసినా హ్యాష్‌ట్యాగ్ ద్వారా తెలియజేయాలన్నారు. అమిత్‌షా ఢిల్లీ ప్రజలపై ఏ విధంగా గూండాగిరి చేస్తున్నరో దేశం మొత్తం చూస్తున్నదని వ్యాఖ్యానించారు. బీజేపీ మనలను భయపెట్టడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా మనం బెదరవద్దని సూచించారు. అంతేగాక, ఢిల్లీ ఎన్నికలకు ముందు మురికివాడల్లో నివసించే, ఆర్థికంగా బలహీనులైన వర్గాల వారి ఓటు హక్కును తొలగించడానికి పెద్ద కుట్ర జరుగుతోందని అర్వింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. అంతేకాదు సర్వెంట్ క్వార్టర్స్, ధోబీ ఘాట్లు, మురికివాడల్లో నివసించేవారి నుంచి తనకు చాలా కాల్స్ వస్తున్నాయని, ఓటర్లకు రూ.3000 చొప్పున ఇస్తున్నారని ఆయన అన్నారు.

# భూమి దిశగా దూసుకువస్తున్న ఫుట్ బాల్ మైదానం కంటే పెద్ద ఆస్టరాయిడ్.. నాసా ఏం చెబుతోందంటే...!

ఢిల్లీ : భూమి వైపు దూసుకొస్తున్న గ్రహశకలాలు ఎప్పటికప్పుడు ప్రపంచాన్ని భయపెడుతూనే ఉన్నాయి. తాజాగా, అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) శాస్త్రవేత్తలు 2024 వైఆర్ 4 అనే గ్రహశకలాన్ని కనుగొన్నారు. ఇది 2032లో భూమిని ఢీకొనే అవకాశం ఉందని నాసా శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. అబుదాబిలోని ఇంటర్నేషనల్ ఆస్ట్రానమీ సెంటర్ (ఐఏసీ) తెలిపిన వివరాల ప్రకారం.. ఈ భారీ గ్రహశకలం భూమివైపు దూసుకువస్తోందని, దీని పరిమాణం సుమారు ఫుట్‌బాల్ మైదానం కంటే పెద్దగా ఉంటుందని తెలిపారు. ఇది భూమి వైపు చాలా వేగంగా వస్తోందని, భూమిని ఢీకొట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, 2032లో భూమిని ఢీకొట్టవచ్చని అంచనా వేశారు. 130 %-% 300 అడుగుల పొడవు గల ఈ గ్రహశకలం మానవాళి మొత్తానికి తక్కువ ప్రమాదకారి అయినా ఒక పెద్ద నగరాన్ని తీవ్రంగా నాశనం చేయగల శక్తిని కలిగి ఉండొచ్చని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. దీని ప్రభావం 8 మెగా టన్నుల టీఎన్‌టీకి సమానమని, ఇది హిరోషిమాపై ప్రయోగించిన అణుబాంబు కన్నా 500 రెట్లు శక్తివంతమైనది అయి ఉండవచ్చని వారు వెల్లడించారు. అయితే, 2032 డిసెంబర్ 22న ఈ గ్రహశకలం భూమిని ఢీకొట్టే అవకాశం ఒక్క శాతమేనని, అంటే 99 శాతం దాని ప్రభావం భూమిపై ఉండదని వారు తెలిపారు. కాగా, ఈ గ్రహశకలాన్ని 2024 డిసెంబర్ 27న నాసాకు చెందిన ఆస్టరాయిడ్4,,,, టెర్రెస్ట్రియల్ ఇంపాక్ట్ లాస్ట్ అలర్ట్ సిస్టమ్ కనిపెట్టింది.

# రాష్ట్రపతి భవన్ లో మోగనున్న పెళ్లి బాజాలు.. భవన్ చరిత్రలోనే తొలిసారి

న్యూఢిల్లీ : రాష్ట్రపతి భవన్ చరిత్రలో తొలిసారి ఓ ఉద్యోగి వివాహానికి భవన్ వేదిక కానుంది. రాష్ట్రపతి వ్యక్తిగత భద్రతాధికారి (పీఎస్ వో) గా విధులు నిర్వహిస్తున్న సీఆర్ పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పూనమ్ గుప్తా వివాహం జరుపుకునేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక అనుమతిచ్చారు. దీంతో ఈ నెల 12న పూనమ్ గుప్తా వివాహం రాష్ట్రపతి భవన్ లోని మదర్ థెరిస్సా క్రౌన్ కాంప్లెక్స్ లో జరగనుంది. జమ్మూకశ్మీర్ లో సీఆర్ పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ గా సేవలందిస్తున్న అవనీశ్ కుమార్ తో పూనమ్ గుప్తా ఏడడుగులు వేయనున్నారు. వరుడు కూడా సీఆర్ పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కావడంతో రాష్ట్రపతి ఈ ప్రత్యేక అనుమతినిచ్చినట్లు తెలుస్తోంది. భద్రతాపరమైన కారణాల దృష్ట్యా ఈ వివాహ వేడుకకు అతికొద్దిమంది బంధువులు, అత్యంత సన్నిహితులకు మాత్రమే ఆహ్వానం అందినట్లు సమాచారం. కాగా, మధ్యప్రదేశ్ కు చెందిన పూనమ్ గుప్తా 2018లో యూపీఎస్సీ నిర్వహించిన సీఏపీఎఫ్ పరీక్షలో 81వ ర్యాంక్ సాధించారు. ఇటీవల జరిగిన గణతంత్ర వేడుకల్లో సీఆర్ పీఎఫ్ మహిళా దళానికి పూనమ్ గుప్తా సారథ్యం వహించారు.

# తెలుగమ్మాయి త్రిష ఆల్ రౌండ్ షో... ఐసీసీ అండర్-19 వరల్డ్ కప్ విజేత టీమిండియా

న్యూఢిల్లీ : టీమిండియా అమ్మాయిలు అదరగొట్టేశారు. ఐసీసీ అండర్-19 మహిళల టీ20 వరల్డ్ కప్ లో విజేతలుగా నిలిచారు. ఇవాళ మలేసియా రాజధాని కౌలాలంపూర్ లో జరిగిన టోర్నీ ఫైనల్లో భారత మహిళల జట్టు 9 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. దక్షిణాఫ్రికా నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని భారత్ కేవలం 11.2 ఓవర్లలో 1 వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష ఆల్ రౌండ్ షోతో అదరగొట్టింది. బౌలింగ్ లో 3 వికెట్లు తీయడమే కాకుండా, ఓపెనర్ గా బరిలో దిగి 33 బంతుల్లో 44 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. త్రిష స్కోరులో 8 ఫోర్లు ఉన్నాయి.మరో ఓపెనర్ జి.కమలిని 8 పరుగులకే అవుటైనా... వన్ డౌన్ బ్యాటర్ సనికా చల్కేతో కలిసి త్రిష ఇన్నింగ్స్ ను ముందుకు నడిపించింది. సనికా చల్కే 22 బంతుల్లో 4 ఫోర్లతో 26 పరుగులు చేసింది. సనికా చల్కే విన్నింగ్ షాట్ గా ఫోర్ కొట్టి టీమిండియా శిబిరాన్ని సంబరాల్లో ముంచెత్తింది. సఫారీ బౌలర్లలో కెప్టెన్ కేలా రీనెకె 1 వికెట్ తీసింది. కాగా, ఇప్పటివరకు ఈ టోర్నీ రెండు సార్లు నిర్వహించగా... రెండు పర్యాయాలు టీమిండియానే టైటిల్ సాధించింది. 2023లో జరిగిన ఐసీసీ అండర్-19 వరల్డ్ కప్ లో టీమిండియ ఫైనల్లో ఇంగ్లండ్ ను ఓడించి చాంపియన్ గా నిలిచింది. ఇప్పుడు వరుసగా రెండోసారి టోర్నీలో విజేతగా అవతరించింది.

# కేంద్ర బడ్జెట్ పై మండిపడ్డ మాజీ మంత్రి బొత్స



అమరావతి : కేంద్ర ప్రభుత్వం శనివారం లోక్ సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఏపీకి నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ అన్నారు. బీహార్ కు కేంద్రం వరాల జల్లు కురిపించిందని గుర్తుచేస్తూ.. రాష్ట్రంలో కూటమి సర్కారే ఉన్నా, అందులో టీడీపీకి పదహారు మంది ఎంపీలు ఉన్నా నిధులు తీసుకురావడంలో వారంతా విఫలమయ్యారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంలో టీడీపీ కూడా భాగస్వామ్య పార్టీనే అని బొత్స గుర్తుచేశారు. అయితే, టీడీపీకి రాజకీయ ప్రయోజనాలే తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని ఈ బడ్జెట్ తో తేలిపోయిందన్నారు. టీడీపీ ప్రాధాన్యాలు వేరే అని చెప్పారు. బీహార్ తో పోల్చుకుంటే ఏపీకి ఈ బడ్జెట్ లో దక్కిన వాటా శూన్యమని చెప్పారు. బడ్జెట్ ప్రసంగం ప్రారంభిస్తూ సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురజాడ అప్పారావు కవిత 'దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్' చదవడం సంతోషకరమని బొత్స చెప్పారు. ఏపీకి చెందిన మహాకవిని సభలో ప్రస్తావించారు కానీ రాష్ట్రానికి కేటాయింపులు మాత్రం మరిచిపోయారని విమర్శించారు. బడ్జెట్ లో అసలు ఏపీ ప్రస్తావనే లేదన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు కుదించడంపైనా బొత్స మండిపడ్డారు. ఏపీకి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తుంటే కేంద్రం దానిని 41 మీటర్లకు కుదిస్తూ నిధుల కేటాయింపునకు అంగీకరించిందని తెలిపారు. ఈ విషయాన్ని కూడా కొంతమంది నేతలు ఘనంగా చెప్పుకోవడం వింటుంటే చాలా బాధ అనిపించిందని బొత్స చెప్పారు.

# మీకు సేవ చేసే అవకాశం ఇవ్వండి.. ప్రతి సమస్యను పరిష్కరిస్తా: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తే ఢిల్లీలోని ఒక్క మురికివాడను కూడా కూల్చమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే మురికివాడలను లక్ష్యంగా చేసుకుందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ చేసిన ఆరోపణలను ప్రధాని కొట్టివేశారు. ఒక్క మురికివాడను కూడా తాము కూల్చే ప్రసక్తి లేదన్నారు. ఆప్ తమ ప్రకటనతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని, తాము ప్రచారం కోసం ప్రకటనలు చేయమని, చేసిన వాగ్దానాలను నిలబెట్టుకునేందుకు బడ్జెట్‌లో వెసులుబాట్లు కల్పిస్తామని ఢిల్లీలోని ఆర్కే పురంలో ఆదివారం నాడు జరిగిన ర్యాలీలో మోదీ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆర్కే పురంలో ఎన్నికల ర్యాలీలో ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నెహ్రూ కాలంలో 12 లక్షల రూపాయల సంపాదన ఉంటే, నాలుగో వంతు పన్ను చెల్లించాల్సి ఉండేదని ప్రధాని మోదీ అన్నారు. నాడు ఇందిరా గాంధీ అధికారంలో ఉన్నప్పుడు 12 లక్షల రూపాయల్లో 10 లక్షలు పన్నుల రూపంలో పోయేవి. 10-12 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.12 లక్షలు సంపాదించి ఉంటే రూ.2 లక్షల 60 వేలు పన్ను కట్టాల్సి వచ్చేది. అయితే బీజేపీ ప్రభుత్వ బడ్జెట్ తర్వాత ఏడాదికి రూ.12 లక్షలు సంపాదించే వ్యక్తి ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఖజానాను నింపుకోవడానికి పన్నులు విధించేదన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. భారతదేశం మొత్తం బీజేపీతోనే ఉందన్న ప్రధాని.. ఎవరూ అడగని వారినే మోదీ పూజిస్తారు. ఈ బడ్జెట్‌లో పేదల కోసం అనేక కేటాయింపులు చేశామన్నారు. ఈ బడ్జెట్ పేదలకు ఎంతో బలం చేకూర్చిందని ప్రధాని స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్ తర్వాత మధ్యతరగతి, మధ్యతరగతి వారికి అత్యంత స్నేహపూర్వక బడ్జెట్ అని చెబుతున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశంలోని ప్రతి కుటుంబం సంతోషంగా ఉండేలా ఈ బడ్జెట్ రూపొందించామన్నారు. 12 లక్షల రూపాయల ఆదాయంపై ఆదాయపు పన్ను సున్నాకి తగ్గిందన్నారు. దీనివల్ల మధ్యతరగతి ప్రజలకు వేల రూపాయలు ఆదా అవుతుందన్న ప్రధాని.. ఈ బడ్జెట్ మధ్యతరగతి ప్రజల జేబులు నింపే బడ్జెట్ అన్నారు. ఢిల్లీలోని మధ్యతరగతి ప్రజల జేబుల్లోకి వేల కోట్ల రూపాయలు అదనంగా చేరబోతున్నాయని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారిగా ఆదాయపు పన్నులో ఇంత పెద్ద ఉపశమనం లభించిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. వసంత్ పంచమితో వాతావరణం మారుతుందని ప్రధాని మోదీ అన్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో కొత్త అభివృద్ధి వసంతం రాబోతోంది. ఈసారి ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. ఈసారి ఢిల్లీ అంతా ఈసారి బీజేపీ ప్రభుత్వమే అని చెప్పుకుంటున్నారన్న ప్రధాని.. ఆప్ పార్టీ 11 ఏళ్ల ఢిల్లీని నాశనం చేసిందన్నారు. మీకు సేవ చేసే అవకాశం నాకు ఇవ్వండి. మీ ప్రతి సమస్యను పరిష్కరించడానికి నేను నా వంతు ప్రయత్నం చేస్తానని ప్రధాని మోదీ తెలిపారు. ఢిల్లీని అభివృద్ధి ప్రయత్నం చేస్తానని ప్రధాని మోదీ తెలిపారు. ఢిల్లీని అభిచేసే ప్రభుత్వాన్నిత్నం చేస్తానని ప్రధాని మోదీ తెలిపారు. ఢిల్లీని అభిచేసే ప్రభుత్వా కోరుకుంటున్నామని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పొరపాటున కూడా ఆప్ ప్రభుత్వం అధికారంలోకి రాకూడదు. ఢిల్లీలో ఓటు వేయకముందే చీపురు గడ్డిని ఎలా చెల్లాచెదురు చేస్తున్నారు. ఆప్ నేతలు ఆ పార్టీని వదులుకుంటున్నారు. ఆప్‌పై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఢిల్లీ ప్రజల ఆగ్రహానికి ఆప్ ఎంతగానో భయపడి గంటా గంటకూ తప్పుడు ప్రకటనలు చేస్తోంది. కానీ ఆప్ ముసుగు పడిపోయిందన్నారు ప్రధాని. 10 సంవత్సరాలుగా, ఆప్ ప్రజలు అవే తప్పుడు ప్రకటనలతో ఓట్లు తీసుకుంటున్నారన్నారని, ఇప్పుడు ఈ అబద్ధాలను ఢిల్లీ ప్రజలు సహించరని, అధికారం మార్పు తథ్యం అన్నారు ప్రధాని మోదీ.

పథకాలన్నీ కొనసాగిస్తాం

అమలులో ఉన్న ప్రజాసంక్షేమ పథకాలన్నింటికీ తాము కొనసాగిస్తామని ఢిల్లీ ప్రజలకు మోదీ భరోసా ఇచ్చారు. ప్రజాప్రయోజనాలకే తాము పెద్దపీట వేస్తామని, ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ఏ పథకాన్ని కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆపేసే ప్రసక్తి ఉండదని చెప్పారు. పూర్వాంచల్, బిహారీ కమ్యూనిటీల నుంచి తనకు పెద్ద సంఖ్యలో మెసేజ్‌లు వచ్చినట్టు చెప్పారు. "వారి మనోభావాలను నేను అర్థం చేసుకోగలను. నేను కూడా పూర్వాంచల్ ఎంపీనే. కోవిడ్ సమయంలో వారి పట్ల కొన్ని పార్టీలు అనుచితంగా వ్యవహరించాయి. ఢిల్లీలోని బలవంతంగా పంపేశారు. కానీ బీజేపీ ప్రభుత్వం పూర్వాంచల్, బీహార్ ప్రజలకు ఎప్పుడూ బాసటగా ఉంటుంది" అని అన్నారు.

స్థానిక రైతులకు మేలు చేసేందుకు మఖానా బోర్డ్

బీహార్ కోసం ఎన్డీయే చేస్తున్న ప్రయత్నాలను మోదీ వివరిస్తూ, మఖానా బోర్డు ఏర్పాటు వల్ల స్థానిక రైతులకు, ముఖ్యంగా మఖానా సేద్యంలో ఉన్న దళిత కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు. దళిత కుటుంబాలకు మేలు చేసే పని ఎప్పుడూ తలపెట్టినప్పుడుల్లా కొందరు వ్యక్తులు తనను పరిహసిస్తుంటారని చెప్పారు.

మహిళలందరికీ రక్షణ కవచం

దేశంలోని తల్లులు, ఆడకూతుళ్లందరికీ మోదీ రక్షణ కవచంగా ఉంటారని ప్రధాని చెప్పారు. మూడోసారి దేశానికి తాను సేవలందిస్తున్నానంటే దేశంలోని మహిళల ఆశీర్వాదమే కారణమని అన్నారు. మోదీ ఇచ్చే ప్రతి హామీలోనూ మహిళలకు కీలక భూమిక ఉంటుందని స్పష్టంచేశారు.

అవినీతిలో దెందూదొందే

కాంగ్రెస్, ఆప్ పార్టీల అవినీతిపై మోదీ విమర్శలు గుప్పించారు. క్రీడల అభివృద్ధి పేరుతో రెండు పార్టీలు ఢిల్లీ యువతను వంచించాయని ఆరోపించారు. సీడబ్ల్యూజీ స్కామ్‌తో కాంగ్రెస్‌పై పడిన మచ్చ చెరిగిపోదని, స్పోర్ట్ యూనివర్శిటీ ముసుగులో ఢిల్లీ యువత భవిష్యత్తుతో ఆప్‌దా పార్టీ ఆడుకుందని విమర్శించారు. ఇవాల్టి యంగ్ ఇండియా బీజేపీని బలంగా నమ్ముతూ మద్దతిస్తోందని స్పష్టం చేశారు.

బడ్జెట్‌లో మధ్యతరగతికి స్నేహహస్తం

ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై ప్రధానమంత్రి ప్రశంసలు కురిపించారు. ఇది "మధ్యతరగతి వర్గాల మైత్రీ బడ్జెట్" అని, "ప్రజా బడ్జెట్" అని అన్నారు. మధ్యతరగతి వర్గాన్ని గౌరవించి, నిజాయితీగా పన్నులు చెల్లించే వారికి రివార్డులు ఇచ్చే పార్టీ బీజేపీ అని చెప్పారు. కొత్త బడ్జెట్‌తో మధ్యతరగతి ప్రజలకు రోజువారీ అవసరాలు, కొనుగోళ్లు సులభతరమవుతాయని అన్నారు.

## నెహ్రూ, ఇందిరపై చురకలు

ప్రజలు సంపాదించుకునే దానిపై మాజీ ప్రధానులు జహహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ భారీగా పన్నులు వడ్డించే వారని, కానీ తమ ప్రభుత్వం పన్నుభారాన్ని సులభతరం చేసి మధ్యతరగతి వర్గానికి ఉపశమనం కలిగించిందని వివరించారు. నెహ్రూ హయాంలో ఒక వ్యక్తి రూ.12 లక్షలు సంపాదిస్తే నాలుగోవంతు పన్ను రూపంలో వెళ్లిపోయేదని, ఇందిరాగాంధీ హయాంలో అయితే రూ.12 లక్షలకు సుమారు రూ.10 లక్షలు టాక్సుల్లోకి వెళ్లిపోయేవని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో రూ.12 లక్షల ఆదాయం అంటే రూ.2.6 లక్షలు పన్నుగా చెల్లించాల్సి వచ్చేదని, కేంద్రం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌తో రూ.12 లక్షల ఆదాయం సంపాదించే వారు పన్ను కట్టనవసరం లేదని (జీరో టాక్స్) వివరించారు.

# కడపలో మహానాడు వెనక భారీ స్ట్రాటజీ

మొదటి పేజి తరువాయి

మరో వైపు వైసీపీని మళ్ళీ తిరిగి లేవకుండా తనదైన శైలిలో వ్యూహాలను రచిస్తున్నారు. / వైసీపీకి ఈ రోజుకీ 40 శాతం ఓటు షేర్ ఉంది. మరో పది శాతం పెంచుకుంటే మళ్ళీ అధికారం దక్కుతుంది. వైసీపీ చేసే ప్రయత్నాల వల్ల ఒక అయిదు శాతం పెరిగినా ప్రభుత్వ పరంగా యాంటీ ఇంకెంబెన్సీ తోడు అయి మరో అయిదు శాతం జత కలిస్తే చాలు మళ్ళీ ఏపీలో వైసీపీకి చాన్స్ ఉంటుంది. అందుకే ఈ రెండూ జరగకుండా ఈసారి ప్రభుత్వంలోకి వస్తూనే డే వన్ నుంచి చంద్రబాబు తనదైన శైలిలో ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. గతంలో చేసిన పొరపాట్లు ఈసారి చేయకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నారు. అదే సమయంలో వైసీపీకి ఏ మాత్రం పాజిటివిటీ రాకుండా చూస్తున్నారు. వైసీపీ విషయంలో బహుముఖమైన రాజకీయాన్ని ప్రయోగిస్తున్నారు. గతంలో ఆ పార్టీ వారిని తీసుకోవడం 23 మంది ఎమ్మెల్యేలను తమ పార్టీలోకి చేర్చుకుని మరి నలుగురుని మంత్రులుగా చేయడం ద్వారా వైసీపీకి సానుభూతి వచ్చేలా చూసిన టీడీపీ అధినాయకత్వం ఈసారి మాత్రం వాటిని పునరావృత్తం చేయదలచుకోలేదు. వైసీపీ నేతల మీద కేసులు పెట్టినా అవి సాక్ష్యాధారాలతో సహా ఉంటేనే అడుగులు ముందుకు వేస్తోంది. అదే విధంగా వైసీపీ అధినాయకత్వం నుంచి అత్యంత సన్నిహితులుగా ఉన్న వారిని సైతం బయటకు వచ్చేలా చూస్తోంది. ఇపుడు వైసీపీ అధినేత సొంత జిల్లా ఆ పార్టీకి ఖిల్లాగా ఉన్న కడప గడపలోనే భారీ రాజకీయ భేరీని మోగించాలని చూస్తోంది. వైసీపీ ఓటమి పాలు అయినా కడపలో జగన్ కి విశేషమైన జనాదరణ లభిస్తోంది. దానిని పూర్వ పక్షం చేస్తూ కడపలో సైతం పసుపు జెండాలు రెపరెపలాడేలా చేయాలన్నదే టీడీపీ వ్యూహకర్తల లక్ష్యంగా ఉంది. అందుకే కడపలో మహానాడుని ఏర్పాటు చేయబోతున్నారు. గడపలో మే 27, 28, 29 తేదీలలో మూడు రోజుల పాటు మహానాడు జరగనుంది. మూడవ రోజున భారీ బహిరంగ సభ ఉంటుంది. చంద్రబాబు ఆ సభలో ప్రసంగం చేస్తారు. ఈ సభతోనే వైసీపీకి చెక్ పెట్టేలా చూడాలన్నది టీడీపీ మాస్టర్ ప్లాన్ అని అంటున్నారు. మొత్తం కడపలో కనీవినీ ఎరుగని తీరులో భారీ బహిరంగ సభను నిర్వహించడం అంతటా పసుపు దనాన్ని వెల్లి విరిసేలా చూడడం చేయాలని భావిస్తోంది. కడపలోనే టీడీపీకి ఇంతటి జనాదరణ దక్కిందన్న సందేశాన్ని యావత్తు రాష్ట్రానికి చేరవేయడం ద్వారా వైసీపీని ఉన్న చోటనే నీడ లేకుండా చేయడంతో పాటు అధినేత జిల్లాలోనే సొంత ఇలాకాలోనే వైసీపీ ఏమీ కాకుండా పోయిందన్నది ప్రచారం చేయడం మరో లక్ష్యంగా ఉంది. దాంతో వైసీపీ శ్రేణులు డీ మోరలైజ్ అవుతాయని అంతే కాదు ఏపీలో రాజకీయం ఏకపక్షమే అన్నది జనాలకు కూడా తెలియచెప్పడం కూడా టార్గెట్ గా ఉందని అంటున్నారు. మొత్తానికి టీడీపీ పద్మ వ్యూహంలో భాగమే కడప మహానాడు అని అంటున్నారు.

# 4న తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం.. కులగణన నివేదికపై చర్చ

మొదటి పేజి తరువాయి

బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఒక నిర్ణయం తీసుకుని, పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని రేవంత్‌రెడ్డి సర్కార్ యోచిస్తుంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపే అవకాశం ఉంది. కులగణన సర్వేలో 55.85 శాతంగా బీసీలు ఉన్నాట్లు తేల్చారు. కొత్త లెక్కల ప్రకారం పథకాలు, రిజర్వేషన్ల అమలుకు సన్నాహాలు చేస్తున్నారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా.. రిజర్వేషన్ల అమలుకు కసరత్తు చేస్తోంది కాంగ్రెస్ సర్కార్. బీసీలకు 40 శాతం కోటా పెంచుతామని ఎన్నికల టైమ్‌లో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. మొత్తం 50 రోజుల పాటు కులగణన సర్వే నిర్వహించారు. సర్వేలో లక్షా 3,889 మంది అధికారులు పాల్గొన్నారు. 96.9శాతం కుటుంబాలను సర్వే చేశారు అధికారులు. సర్వేలో 3 కోట్ల 54 లక్షల మంది తమ వివారాలను వెల్లడించారు. 3.1శాతం సర్వేలో పాల్గొనలేదని కమిషన్ రిపోర్టులో పేర్కొంది. ఫిబ్రవరి 5న మధ్యాహ్నం తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం కానుంది. సభలో కులగణన నివేదిక ప్రవేశపెట్టనుంది ప్రభుత్వం. నివేదికపై చర్చ అనంతరం సభ ఆమోదం తెలపనుంది. మార్చి 5 నుంచి ఇంటర్, మార్చి 17 నుంచి పదోపరీక్షల షెడ్యూల్ ఉంది. పంచాయతీ ఎన్నికలు ఫిబ్రవరిలో నిర్వహిస్తే పరీక్షల నిర్వహణకు ఏమైనా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందా? అనే కోణంలో ప్రభుత్వం అంచనా వేస్తోంది. అయితే స్థానిక ఎన్నికలతో ఇంటర్?పరీక్షలకు పెద్దగా ఇబ్బంది ఉండదని, పదో తరగతి పరీక్షలు మార్చి 17 నుంచి జరగనున్నందున ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు పెడితే సమస్య లేదని అధికారులు సీఎంకు రేవంత్‌కు సూచించినట్లు సమాచారం.

# సామాజిక న్యాయం కోసమే ఈ సర్వే: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్ : తెలంగాణలో కులగణన, సమగ్ర కుటుంబ సర్వే చేపట్టడం తెలిసిందే. ప్రణాళిక సంఘం నేడు సర్వే నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి అందించింది. 3.54 కోట్ల మందిని సర్వే చేసి ఈ నివేదిక రూపొందించినట్టు ప్రణాళిక సంఘం అధికారులు తెలిపారు. 96.9 శాతం కుటుంబాలను సర్వే చేసినట్టు వివరించారు. 3.1 శాతం మంది సర్వేలో పాల్గొనలేదని వెల్లడించారు. బీసీ జనాభా 55.85 శాతం ఉన్నట్టు నివేదికలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మంత్రివర్గ ఉపసంఘానికి కులగణన సర్వే నివేదిక అందిందని వెల్లడించారు. దేశంలో ఎక్కడా ఇటువంటి సర్వే జరగలేదని చెప్పారు. ఇంత భారీ ప్రక్రియను సజావుగా, కచ్చితత్వంతో నిర్వహించినందుకు సీఎస్ శాంతికుమారి, ఇతర ఐఏఎస్ అధికారులకు, జిల్లా కలెక్టర్లకు, సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లకు ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. 50 రోజుల్లోనే సర్వే పూర్తి చేశామని, కులగణన సర్వే నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెడతామని తెలిపారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సామాజిక, కులగణన సర్వే చేపట్టామని తెలిపారు. దేశంలో బీసీ జనాభా లెక్కించాలనేది రాహుల్ ఆశయమని అన్నారు. సామాజిక న్యాయం కోసమే ఈ సర్వే అని, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఆకాంక్ష అని వెల్లడించారు.

## కేసీఆర్ వర్సెస్ రేవంత్ : వస్తున్నా...చూసుకుందాం !

మొదటి పేజి తరువాయి



ప్రజా క్షేత్రంలోకి దిగుతున్నానని ప్రకటించేశారు. / నేను అన్నీ గంభీరంగా చూస్తున్నాను గమనిస్తున్నాను అని కేసీఆర్ తనదైన శైలిలో ఫార్మ్ హౌస్ లో నుంచి క్యాడర్ సమావేశం నుంచి గర్జించారు. ప్రజలు మంచి పాలనను అందించే బీఆర్ఎస్ ని గద్దె దించారని ఇపుడు అన్నీ ఇబ్బందులే అన్నారు. గ్రహ స్థితులు బాలేనపుడు ఇలాగే జరుగుతుందని అన్నారు. తెలంగాణాకు తీరని నష్టం కాంగ్రెస్ పాలన అన్నారు. కాంగ్రెస్ పాలన మీద జనంలో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ఆయన విశ్లేషించారు. ఇక ప్రజలకు అండగా నిల్వాల్సిందే అన్నారు. అందుకే తాను ఫిబ్రవరి చివరి వారం నుంచి జనంలోకి వస్తున్నాను అని చెప్పారు. భారీ బహిరంగ సభతో కేసీఆర్ ప్రజల మధ్యకు వస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే కేసీఆర్ కి ధీటైన కౌంటర్ ఇచ్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. గంభీరంగా ఏమి చూస్తున్నారు అని కేసీఆర్ ని నిలదీశారు. తెలంగాణాను పదహారు వేల కోట్ల మిగులు బడ్జెట్ తో అప్పగిస్తే దానికి కాస్తా పదేళ్ల కాలంలో ఏడు లక్షల కోట్ల దాకా అప్పులు చేసిన ఘనత కేసీఅర్ కే చెల్లింది అని విమర్శించారు. రైతు బంధుతో సహా అన్ని పథకాలను ఎగవేసిన ఘనత కేసీఆర్ ది అని అన్నారు. ఆయన గోస భరించలేకనే ఇక చాలు అని జనాలు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారు అని అన్నారు. కేసీఅర్ ఫార్మ్ హౌస్ నుంచి చేస్తున్న ప్రకటనలను ఆయన ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి కేసీఅర్ వస్తే అన్ని విషయాలు ఆయనకు వివరిస్తామని అన్నారు. ఏడాదిలో కాంగ్రెస్ చేసిన మేలు కూడా తప్పకుండా ఆయన విని తీరాలని అన్నారు. కేసీఅర్ గత వైభవం గురించి చెబుతున్నారని కానీ వర్తమానం అలా లేదని అంటూ ఆయన చెల్లని వేయి రూపాయల కాగితం లాంటి వారు అని రేవంత్ రెడ్డి చెప్పడం విశేషం. ఇపుడు దానికి విలువ లేదని ఎవరైనా జేబులో పెట్టుకుని తిరిగినా జైలులో వేస్తారు అని రేవంత్ రెడ్డి సెటైర్లు పేల్చారు. మొత్తానికి చూస్తే కేసీఆర్ బిగ్ సౌండ్ చేశారు. తెలంగాణా రాజకీయాల్లో ఆయన తమ మార్క్ మళ్ళీ చూపించాలని భావిస్తున్నారు. అయితే ఆయన గర్జనకు రీ సౌండ్ తో రేవంత్ చెక్ పెట్టే ప్రయత్నం చేశారు. మరి కేసీఅర్ జనంలోకే వస్తారా లేక అసెంబ్లీకి కూడా వస్తారా రేవంత్ వర్సెస్ కేసీఅర్ గా తెలంగాణా రాజకీయంలో సరికొత్త అంకం మొదలయ్యేది ఎపుడు అన్న చర్చ అయితే సాగుతోది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# వికసిత్ భారత్ 2047 విజన్ కల సాకారానికి ముందడుగు పడింది: కిషన్ రెడ్డి

మొదటి పేజి తరువాయి




మైనింగ్ రంగంలో సంస్కరణలు, ముఖ్యంగా కీలకమైన ఖనిజాలకు సంబంధించి, ఆత్మనిర్భర్, భవిష్యత్తు-సన్నద్ధమైన భారత్‌ను నిర్మించడంలో ఈ బడ్జెట్ దోహదపడుతోంది. విక్షిత్ భారత్ 2047 దార్శనికతను సాకారం చేయడంలో ఒక ప్రధాన అడుగు పడిందని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. బొగ్గు గనుల రంగంలో సంస్కరణల శ్రేణి స్వదేశంలో ఉత్పత్తి, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. అదే సమయంలో ప్రపంచ ఖనిజాల మార్కెట్‌లో భారతదేశాన్ని కీలక ప్లేయర్‌గా మారనుంది. సంస్కరణలు నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ప్రారంభానికి అనుకూలమైన సమయంలో వస్తాయి. ఇందుకు కేంద్ర బడ్జెట్ భారీ ప్రోత్సాహాన్ని ఇస్తాయన్నారు. ఇంధన భద్రత, ఇంధన పరివర్తన లక్ష్యాల మధ్య సమతుల్యతను సాధించడంపై దృష్టి కేంద్రం దృష్టి సారించినట్లు కేమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బొగ్గు, లిగ్నైట్ గ్యాసిఫికేషన్ కోసం రూ. 300 కోట్ల కేటాయింపులు తక్కువ ఉద్గారాలకు, కార్బన్ క్యాప్చర్, హైడ్రోజన్ ఉత్పత్తికి మార్గాలను అందిస్తాయన్నారు. భారతదేశ ఇంధన పరివర్తన లక్ష్యాలకు భారీ ఊపునిస్తుంది. దేశానికి ఇంధన భద్రతకు భరోసానిస్తూ స్వచ్ఛమైన బొగ్గును ఉత్పత్తి చేసే మన సామర్థ్యాలను పెంచుతుందన్నారు కిషన్ రెడ్డి. కాంపిటేటివ్ ఫెడరలిజం స్ఫూర్తికి అనుగుణంగా, స్టేట్ మైనింగ్ ఇండెక్స్ పరిచయం అనేది రాష్ట్ర మైనింగ్ డిపార్ట్‌మెంట్ల ప్రొఫెషనలైజేషన్‌ను మెరుగుపరిచి, ఖనిజాల అన్వేషణ, స్థిరమైన మైనింగ్‌లో ఉత్తమ పద్ధతులను ఆవిష్కరించడానికి సహాయపడుతుందన్నారు. పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు మన ఖనిజ వనరుల యొక్క అపారమైన సామర్థ్యాన్ని అన్‌లాక్ చేస్తుందన్నారు కేంద్ర మంత్రి. అలాగే కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ నేతల విమర్శలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తెలంగాణకు ఏమిచ్చారని ప్రశ్నించడం మంచిది కాదన్నారు. కేంద్ర బడ్జెట్‌లో పొందుపరిచిన 90శాతానికి పైగా పథకాలు తెలంగాణకు కూడా వస్తాయన్నారు. విభజన చట్టంలోని హామీల ప్రకారమే ఏపీకి కేటాయింపులు చేశామన్న కిషన్ రెడ్డి, హామీ మేరకే అమరావతి, పోలవరం, రైల్వేజోన్‌కు నిధులు కేటాయించినట్లు స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణకు రీజినల్ రింగ్ రోడ్డు వచ్చిందన్నారు. అలాగే తెలంగాణలో 40 రైల్వేస్టేషన్లు అభివృద్ధి చేస్తున్నామని కిషన్‌రెడ్డి తెలిపారు. అవసరాన్ని బట్టి తెలంగాణకు అన్ని రకాల పథకాలు అందించేందుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు.

# స్కిల్ హబ్ సెంటర్ భూమి పూజ చేసిన మెల్లంపుటి సూర్యప్రకాష్





నార్పల/ ఫిబ్రవరి 2(జనం రిపోర్టర్) మండల కేంద్రంలో గల మిత్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ సమీపంలో నిరుద్యోగ యువతీ యువకుల ఉపాధి మరియు సాంకేతిక నైపుణ్యాల శిక్షణను ఇవ్వడం కోసం స్కిల్ హబ్ సెంటర్ నిర్మాణం కోసం శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ట్రస్ట్ చైర్మన్ తండ్రి మెల్లంపుటి సూర్య ప్రకాష్ చేత పండితులు రాఘవేంద్ర శర్మ భూమి పూజను చేపించారు. మెల్లంపుటి సూర్యప్రకాష్ స్కిల్ సెంటర్ ఉద్దేశ్యం గురించి మాట్లాడుతూ స్కిల్ హబ్ సెంటర్ ని త్వరితగతిన పూర్తి చేసి వచ్చే జూన్ మాసంలో నిరుద్యోగ యువతీ యువకులకు సాంకేతిక రంగంలో తగు నైపుణ్యాలని ఇచ్చి వారికి ఉపాధి కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశ్యమని తెలుపుతూ, తమ కుమారుడు శివకృష్ణ చౌదరి మానవసేవే మాధవసేవ అనే దానికి కట్టుబడి నార్పల లో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, అలాగే నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే కృతనిశ్చయముతో స్కిల్ హబ్ సెంటర్ ని యుద్ధ ప్రాతిపదికన నిర్మింపచేయాలనే పట్టుదలతో చేస్తున్న ఈ పనికి తండ్రిగా తాను ఎంతో గర్వపడుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి కొండిశెట్టి ప్రవీణ్ కుమార్, టీచర్ లగినేని నాగరాజు, పసుపులేటి లక్ష్మీనారాయణ, కలవాయి విశ్వనాథ్ రెడ్డి, ఇండ్ల రాము, ఇండ్ల, రంగనాథ్, తులసి, బాబా ఫక్రుద్దీన్, బుడెన్ ఖాన్, బింగి తిరుపతయ్య, బాబా సలాం తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది తెలుగుదేశం పార్టీ

## జిల్లా తెలుగుదేశం నాయకులు ఆలం వెంకట నరసానాయుడు...





నార్పల,(జనం రిపోర్టర్ ):ఎన్డీఏ ప్రభుత్వంలో కొత్తగా ప్రవేశపెట్టిన స్పోస్ క్యాటగిరి పెన్షన్ నార్పల మండల కేంద్రంలోని దూల్పేటలో జిల్లా తెలుగుదేశం నాయకులు ఆలమ్ వెంకట నరసానాయుడు పంపిణీ చేశాడు. ఇద్దరు మహిళలు భర్తలు కోల్పోయిన నెలకే వాళ్లకి కొత్తగా స్పౌజ్ కింద పెన్షన్లు అందజేశారు .అనంతరం అక్కడ ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా పని చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు, పి ఎల్ లక్ష్మీనారాయణ, తలారి ప్రతాప్, చాకలి శ్రీనివాసులు, చిలుకూరు కాటమయ్య, బ్రహ్మ ,ప్రభాకర, నడిమింటి రాము, మంగలి విష్ణు, తలారి మహేష్,హరీష్,గణేష్, వడ్డే మహేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ యాంటీ -తెలంగాణ బడ్జెట్ అంబేద్కర్ విగ్రహ ముందు సిపిఎం నిరసన



అమరచింత మండల(జనం రిపోర్టర్ ): కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు %జూవీ% మండల్ కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ పైన నిరసన తెలడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు %=చీ% రమేష్, మండల్ నాయకులు . అజయ్ మాట్లాడుతూలి కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్ఎన్ రమేష్ మండల నాయకులు అజయ్ ఆరోపించారు. కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్వాల్, మాచర్ల రైల్వే లైను, కృష్ణ వికారాబాద్ రైల్వే లైనుకి బడ్జెట్ లో నిధులు కేటాయూంచాలని డిమాండ్ చేశారు. ఎంపీడీకే అరుణ అనేక హామీలు ఇచ్చి బడ్జెట్ లో తెలంగాణ కి అన్యాయం చేశారని అన్నారు.ప్రజలు ప్రజా వ్యతిరేక యూనియన్ బడ్జెట్ 2025-26 ను తీవ్రంగా ఖండించారు, ఇది దేశంలోని శ్రామిక ప్రజలను మరోసారి మోసగించిందన్నారు. తన ప్రసంగంలో ఆర్థిక మంత్రి సక్షం అంగన్వాడి, పోషన్ 2.0 ను ప్రశంసించారు. (మునుపటి ఐసిడిలు) పథకం, ఈ పథకం కోసం "ఈ పోషక నిబంధనలకు ఖర్చు నిబంధనలు మెరుగుపడతాయి" అని ప్రకటించారు. సాక్షం అంగన్వాడి, పోషన్ 2.0 లకు బడ్జెట్ కేటాయింపుగా ఈ ప్రకటన మోసపూరితమైనదిగా మారింది. 2025-26 పథకం రూ. 21960.00 కోట్లు రూ. 21809.64 సిఆర్ బడ్జెట్ వ్యయం 2023-24లో, కేవలం రూ .150.36 కోట్లు. గత సంవత్సరం బడ్జెట్ అంచనా రూ. 21200.00 కోట్లు. ద్రవ్యోల్బణాన్ని పరిశీలిస్తే, బడ్జెట్ కేటాయింపులో వాస్తవ తగ్గింపు ఉంటుంది. అనుబంధ పోషణకు ఖర్చు నిబంధనలు చివరిసారిగా 2017 లో సవరించబడ్డాయి.మేము దీనిని వాస్తవ పెరుగుదలగా లెక్కించినప్పటికీ, సుమారు 10 కోట్ల లబ్ధిదారులకు (8 కోట్ల మంది పిల్లలు 2 కోట్ల మంది గర్భిణీ స్త్రీలు సంవత్సరానికి 300 రోజులు చనుబాలివ్వడం ! మా పిల్లలు 37% (0-6 సంవత్సరాలు) లేదా దాదాపు ఆరుగురు కోట్ల పిల్లలు కుంగిపోతారు. వారిలో 17% లేదా 2.7 కోట్ల మంది పిల్లలు తక్కువ బరువుతో ఉన్నారని ప్రభుత్వ డేటా కూడా చూపిస్తుంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు 8.8 లక్షల మంది అండర్ ఫైవ్ పిల్లలు మరణిస్తున్నారు. 2022 బడ్జెట్లో రెండు లక్షలు (14 లక్షలలో) 'సిక్షామ్ అంగన్వాడిస్' నిర్మించాలని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఈ రోజు నాటికి, ఒక లక్ష కేంద్రాల కన్నా తక్కువ మాత్రమే అనుమతి కూడా మంజూరు చేయబడింది. ఈ సంవత్సరం, ఐసిడిలు యాభై సంవత్సరాలు పూర్తి చేస్తున్నప్పుడు, 3.38 లక్షలకు పైగా అంగన్వాడి కేంద్రాలకు శుభ్రమైన తాగునీరు లేదు మరియు 4.61 లక్షల కేంద్రాలకు టాయిలెట్ సౌకర్యాలు లేవు! ఈ విధంగా 'విశ్వ గురు' తన పిల్లలకు చికిత్స చేసి, మమ్మల్ని 'వికాసిత్ భారత్' కి నడిపిస్తోంది!డబ్ల్యుసిడి మంత్రిత్వ శాఖ కింద 'బేటి బచావో బేటి పద్దవో' లేదా పిఎం మాటూ వందనా యోజన 'పథకాలలో ఇతర పథకాలలో పెరుగుదల లేదు.గడ్డి రూట్ స్థాయి సంరక్షకుల గురించి బడ్జెట్ ప్రస్తావించబడలేదు, దాదాపు 26 లక్షల అంగన్వాడి కార్మికులు సహాయకులు, వారు 2018 నుండి నెలకు రూ .4500 రూ .2250అంగన్వాడి కార్మికులకు సహాయకులకు గ్రాట్యుటీని మంజూరు చేసే సుప్రీంకోర్టు ఉత్తర్వులను ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది మరియు గ్రేడ్ మరియు ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించడానికి వేతనాలు గుజరాత్ హైకోర్టు ఆదేశాలను సవరించారు. బడ్జెట్ ఏ ఎస్ హెచ్ ఏ కార్మికులు ఎండిఎం కార్మికులు ఇతర స్కీమ్ కార్మికులను కూడా విస్మరించింది. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు ఎస్ ఇ శ్యామసుందర్, రవి, బొగ్గు తిరుపతి, వెంకటేష్, రమేష్, మల్లేష్, రవి ప్రకాష్, పాషా,వినోద్,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అడ్వకేట్ . మహేశ్వరి గారి పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి(జనం రిపోర్టర్ ):అన్నం పరబ్రహ్మ స్వరూపం ఒక పేదవానికి భోజనం అందిస్తే ఆ భోజనం అందుకున్న నిరుపేదల ఆశీస్సులు అందుతాయని ఈరోజు హైదరాబాద్ వాస్తవ్యులు అడ్వకేట్ . మహేశ్వరి గారి పుట్టినరోజు మహేశ్వరి గారి పుట్టినరోజు సందర్భంగా వారి మీద అభిమానంతో సహచర అడ్వకేట్ . రాజుగారు వారి టీమ్ భోజనం ఏర్పాటు చేయడం జరిగింది ఈ భోజనాన్ని హెూ ప్స్ హెల్పింగ్ హాండ్స్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు పొదిలి కాలేజీ రోడ్డులోని ఒక ఏరియాలో నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది

# ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధులకు ఉచిత వైద్యం అందిస్తాం సంజీవిని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్

## 45 మంది ఒంటరి వృద్ధులకు 12 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ...




కొత్తవలస : విజయనగరం జిల్లా (జనం రిపోర్టర్ ):కొత్తవలస మండల కేంద్రంలో తుమికాపల్లి గ్రామం వద్ద ఉన్న ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విశ్వనాథ హరికుమార్ ఆధ్వర్యంలో 45 మంది ఒంటరి వృద్ధులకు 12 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంజీవని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ మధుబాల దంపతులు మరియు ట్రస్ట్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ రవి, విశ్వనాథ గోవిందరావు విచ్చేశారు.. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయాలంటే చాలా కష్టమని.. ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ లో ఉన్న వృద్ధులు ఎప్పుడు సంజీవని హాస్పిటల్ కి వచ్చిన ఉచిత వైద్యం అందిస్తామని అన్నారు. హరి చిన్న వయసులో ఇలాంటి సేవా




కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని మా వంతు ఎప్పుడు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.. చైర్మన్ విశ్వనాథ్ హరికుమార్ మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించినవారు సంజీవని హాస్పిటల్స్ డాక్టర్ చంద్రశేఖర్ దంపతులు, మరియు ట్రస్ట్ సభ్యురాలు ఉమా, రైల్వే రిటైర్డ్ ఎంప్లాయ్ రమణ, మరియు ట్రస్ట్ సభ్యుల సహకారంతో జరిగిందని అన్నారు.. అదే విధంగా కీర్తిశేషులు కృష్ణారావు పేరుమీద నలుగురు వృద్ధులకి నిత్యవసరాలు అందించామని అన్నారు.. దాతలు ముందుకు రావాలని మానవసేవయే మాధవసేవ అనే లక్ష్యంతో ముందుకు పోవాలని వృద్ధుల సంఖ్య పెరుగుతుందని .... ప్రతి ఒక్కరు మానవత దృక్పథంతో నెలకి ఒక వృద్ధురాలని ఆదుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ట్రెజరర్ విశ్వనాధ శ్రావణ్ కుమార్, సభ్యులు నగేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు...

# జాతీయ నాస్తిక మేళాకు కుటుంబాలతో తరలి రండి వామపక్షాల పార్టీల తో కలిసి కరపత్రాల విడుదల నాస్తికులు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలో ఈనెల 8 ,9 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగే 33 వ జాతియ నాస్తిక మేళాను జయప్రదం చేయాలని జాతీయ నాస్తిక మేళ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎ.భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో అమరచింత జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో సిపిఎం, సిపిఐ, ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులతో కలిసి మేళాకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతిలో భాగంగా ఈ పండుగను 32 సంవత్సరాల క్రితం చార్వాక ఆశ్రమంలో రామకృష్ణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాస్తిక ఉద్యమం అంటే కేవలం దైవ భావాన్ని తిరస్కరించడమే కాదు అది శాస్త్రీయ ఆలోచన విధానం అని ప్రజలు గుర్తించాలని అన్నారు. ప్రశ్నించడం ద్వారానే ప్రజలు అభివృద్ధి సాధిస్తారని తెలిపారు. ప్రశ్న లేకపోతే ఏ అంశమైన మనం తెల్చుకోలేమని అన్నారు. అసంఖ్యాక ప్రజలకు విద్య విజ్ఞానాన్ని దూరం చేసి వారిని దేవుడు, నమ్మకాలను నమ్మేటట్లు కొందరు స్వార్ధపరులు చేశారనిఆరోపించారు. ఈనాడు దేశంలో తరతరాలుగా విచ్చలవిడిగా పెరిగిన మత సంస్కృతికి తోడుగా సామ్రాజ్యవాద విష సంస్కృతి ప్రజలను వెనక్కి నడిపిస్తుందని ఆరోపించారు. మత సంబంధమైన అశాస్త్రీయ అంశాలను ప్రవేశపెట్టి వాటినే మన పిల్లలపై రుద్దుతున్నారని ఆరోపించారు. మనమందరం మన జీవితాల్లో చొరబడుతున్న అభివృద్ధి నిరోధక శక్తులను నిరోధించే ఉద్యమాలు నడపాలని పిలుపునిచ్చారు. 8, 9 రెండు రోజులపాటు జరిగే ఈ మేధాలలో అనేక అంశాలపై మేధావులు ప్రొఫెసర్లు భౌతికవాదులు ప్రసంగిస్తారని తెలిపారు. ఈ మేళాకు కుటుంబాలతో సహా తరలివచ్చి విజయవంతం చేయాలని భాస్కర్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ మాసులైన్ నాయకులు రాజు అజయ్ విజయ రాములు సిరాజు అబ్రహం కుతుబ్ రవికుమార్ ప్రభాకర్ రఘు శ్యామసుందర్ రవీందర్ కళానందం మస్లమని తోపాటు పలువురు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ బద్దేపూడి రమేష్ గారి తండ్రికి నివాళి



పెదకాకాని(జనం రిపోర్టర్ ):పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పెదకాకాని మండలం తంగెలమూడి గ్రామంలోని స్వర్గస్తులైన వారి కుటుంబాన్నిఈ రోజు కాకాని మండలం తంగెళ్ళమూడి గ్రామ మాజీ సర్పంచ్ బద్దేపూడి రమేష్ గారి తండ్రి గారు స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శ్రీ అంబటి



మురళీకృష్ణ గారు వారి భౌతికకాయానికి నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాస్ రావు గారు,మాజీ మండల అధ్యక్షుడు మురళీమోహన్ రెడ్డి గారు,సీనియర్ నాయకులు జోసఫ్ గారు, దయానంద్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మేకవనంపల్లి లో 4.50కోట్లు ఎంపీ నిధులతో నూతన సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన

## జిల్లా దిశా కమిటీ మెంబెర్ వడ్ల నందు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మోమిన్ పెట్(జనం రిపోర్టర్ ): మోమిన్ పెట్ మండల పరిధిలోని మేక వనంపల్లిలో ఎంపీ నిధులు 4.50కోట్లు మంజూరు చేసిన చేవెళ్ల ఎంపీ నిధులు మంజూరు చేసిన శుభ సందర్భంగా బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు ఆదివారం మేక వనంపల్లిలో సిసి రోడ్ల పనిని ప్రారంభించినారు. ఆయన మాట్లాడుతూభారత ప్రభుత్వ విప్, చేవెళ్ల ఎంపీ "కొండా విశ్వేశ్వర్ రెడ్డి" సహకారంతో కేంద్రం నిధుల నుంచి మొట్టమొదటిసారిగా వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పెట్



మండలంలోని మేకవనం పల్లి గ్రామ సిసి రోడ్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ సభ్యులు "వడ్ల నందు", డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు ఆశీరెడ్డి,ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేకేయంఆర్ ఫౌండర్ రాములు, మోమిన్ పెట్ మండల్ మాజీ అధ్యక్షుడు భుజంగరెడ్డి, మోమిన్ పెట్ మండల్ మాజీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మోమిన్ పెట్ మండల కిషన్ మోర్చా అధ్యక్షులు రాజిరెడ్డి, జే.సంగారెడ్డి, విట్టల స్వామి, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, మర్పల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ్య, శ్రీశైలం గౌడ్, బిజెపి ధార్మిక్ సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి, ప్యాట శంకర్, జి యాదగిరి, రాములు, పి.నితీష్ రెడ్డి, కే.సంతోష్ రెడ్డి, కే. శ్రీనివాస్,జె.వెంకట్ గౌడ్,వి.సంతోష్ కుమార్, కోట్పల్లి శ్రీనివాస్, టి. సుభాష్ గౌడ్,జె.కిరణ్ కుమార్, జి మహేష్, న్.రాజేష్, జె కిరణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నామకరణ మహోత్సవంలో హాజరై వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప



గుడిబండ (జనం రిపోర్టర్ ):మండల పరిధిలోని మోపురుగుండు గ్రామంలో వైస్సార్సీపీ నాయకుడు కరినింగప్ప కుమార్తె నామకరణ మహోత్సవంనికి ముఖ్య అతిథులుగా మడకశిర నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప పాల్గొని కరినింగప్ప కుమార్తెను ఆశీర్వదించారుఈ సందర్భంగా కరినింగప్ప మరియు వారి కుటుంబం సభ్యులు సంతోషంతో వ్యక్త పరిచారు అనంతరం ఈరలక్కప్పని, మందలపల్లి సర్పంచ్ అశ్వత్, వైఎస్ఆర్సిపి నాయకులు రంగదామప్ప,మా లింగప్పను శాలువాలతో సన్మానించారు

# ఆపిల్ ఫామ్ ల్యాండ్ ను ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి :చేవాళ్ల (జనం రిపోర్టర్ ):చేవెళ్ల మండలం మల్కాపూర్ గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఆపిల్ ఫామ్ ల్యాండ్" ను ప్రారంభించిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు "కాలే



యాదయ్య"అనంతరం పలు వివాహాది వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు "కాలే యాదయ్యఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాట్లు ఇస్తానని మోసం... పొలాన్ని చదును చేసిన బాధితులు



అమరచింత వనపర్తి జిల్లా (జనం రిపోర్టర్ ):వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ పరిధిలో ప్రైవేటు వెంచర్లు గత కొన్ని సంవత్సరాలు క్రితం కిస్తీలవారీగా డబ్బులు కట్టించుకొని మోసం చేసిన ఓ వ్యక్తి పొలాన్ని ఆదివారం చదివిన చేసిన సంఘటన అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని సర్వేనెంబర్ 582లో 132 మంది ప్లాట్లు చేసి ఇస్తానని భూ యజమాని ఎల్ల బాలస్వామి కిస్తీల వారిగా డబ్బులు కట్టించుకున్నాడు. కట్టిన వారికి బాండు పేపర్ పై ఇచ్చినవారు రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో ఆ వెంచర్లో సుమారు132మంది ఆయన పొలం వద్ద సమావేశం అయ్యారు. స్కీం కట్టించుకొని ఆ లబ్ధిదారులకు బాండ్ పేపర్ తో ప్లాట్ నెంబర్ కూడా ఇచ్చి వారికి ప్లాటు అప్పచెప్పారు. ప్రస్తుతం ప్లాటుదారులకు సుమారు లక్ష రూపాయలు ఇస్తేనే నేను రిజిస్ట్రేషన్ చేస్తానని యజమానులు ఎల్లా సుదర్శన్, బాలస్వామి ఇప్పుడు వాళ్లని ఆ డబ్బులు అడగడంతో అందరు కూడా ఆ యొక్క స్థలంలో చెట్లను తొలగించి వారి వారి ప్లాట్లను స్వాధీనం చేసుకోవాలని ఆ యొక్క లబ్ధిదారులు పొలంలో టెంటు వేసుకొని సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేసుకున్నారు. సమావేశంలో సిపిఎం పార్టీ మాజీ వైస్ చైర్మన్ జిఎస్ గోపి ముఖ్య అతిథిగా పాల్గొని వారికి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు పరిశీలించి లబ్ధిదారులకు అసెస్మెంట్ నెంబర్లు ఇవ్వగలరని అభయం ఇస్తానని అన్నారు. బాధితులకు పూర్తిస్థాయిలో మద్దతిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లాట్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
సోమవారం -03-ఫిబ్రవరి-2025

## నార్పల మండలంలో బిజెపి పార్టీ కార్యాలయ ప్రారంభం



నార్పల / ఫిబ్రవరి 2 (జనం రిపోర్టర్) మండల కేంద్రంలోని దుగుమర్రి రోడ్డు నందు బిజెపి పార్టీ నూతన కార్యాలయాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకండ్ల రాజేష్, మాజీ అధ్యక్షుడు సంధిరెడ్డి శ్రీనివాసులు మరియు మండల నూతన అధ్యక్షుడు వడ్డి ప్రభాకరరెడ్డి ఘనంగా ప్రారంభించారు. అనంతరం దుగుమరి రోడ్డు నుంచి గాంధీ సర్కిల్ మీదుగా పాత బస్టాండ్ లోని తిక్క స్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన శింగనమల నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో మండల టిడిపి నాయకులు ఆకుల విజయకుమార్ ,,బాబు, మరియు జనసేన మండల కన్వీనర్ గెంజిగుంట రామకృష్ణ తదితరులు పాల్గొనటం గమనార్హం. బిజెపి పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి బిజెపి మండల నూతన అధ్యక్షుడు వడ్డీ ప్రభాకరరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొనకండ్ల రాజేష్, జిల్లా మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే శివ శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దామోదర్, శ్రీనివాసులు, కాశీ విశ్వనాథ్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## రంగనాథ్ ఇంటికి విచ్చేసిన బిజెపి నాయకులు రాజేష్



నార్పల,(జనం రిపోర్టర్ ):భారతీయ జనతా పార్టీ ( బిజెపి ) జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ నార్పల మండల బలిజ సంఘం అధ్యక్షులు ఇండ్ల రంగనాథ్ ఇంటికి తేనీటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేష్ ని బలిజ సంఘం నాయకులు పసుపులేటి లక్ష్మినారాయణ , కొండిశెట్టి ప్రవీణ్ కుమార్ , ఇండ్ల రాము , శివప్రసాద్ మర్యాదపూర్వకంగా కలసి పూల మాలలు, శాలువాలతో సత్కరించడం జరిగింది.

## శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని వారిచే ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



పెదకాకాని(జనం రిపోర్టర్ ):శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని మరియు జిల్లా అందత్వ నివారణ గుంటూరు వారిచే సంయుక్త గా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరం, గుంటూరు జిల్లా పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామం శ్రీ వేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయటం జరిగినది ఈ శిభిరం నకు వెనిగండ్ల గ్రామం చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రజలు సుమారు 180 మంది ప్రజలు పాల్గొనగా వారికి కంటి పరీక్షలు నిర్వహించి,శుక్లలు సమస్య






తో ఇబ్బంది పడుతున్న 85 మందినీ గుర్తించి వారికి శంకర కంటి హాస్పిటల్ మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి శుక్లలు ఆపరేషన్ కు 85 మందిని కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని ఎంపిక చేయడం జరిగింది, ఈ శిభిరం లో డాక్టర్ దీక్ష గుప్తా, డాక్టర్ తనిమా మరియు క్యాంపు ఆర్గనైజర్ రాంబాబు అలానే పేరామెడికల్ సిబ్బంది వెనిగండ్ల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## యాక్సిడెంట్ గురైన ఇద్దరు కుటుంబాల అంత్యక్రియలకు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



ఎటపాక (జనం రిపోర్టర్ ):దాతృత్వం చాటిన రంబాల.కార్తీక్ రైతు మిత్ర ఏజెన్సీస్ "ప్రో"ఎటపాకలి అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ కన్నాపురం గ్రామానికి చెందిన కుర్సం.భద్రయ్య(41), పోడియం.రాజారావు (31) శుక్రవారం నాడు తమ స్నేహితుడని పరామర్శించేందుకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో స్నేహితులిద్దరికీ ఘోర





ప్రమాదం జరగడంతో అక్కడికక్కడే మృతి చెందారు.వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మృతులు ఇద్దరికి లక్ష్మీపురం గ్రామంలో ఉన్నటువంటి రైతు మిత్ర ఏజెన్సీస్ ఎరువుల దుకాణం యొక్క రైతు సోదరులు కావడంతో ఆర్థికంగా నిరుపేద కుటుంబాలని ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రో'రంబాల.కార్తీక్ మృతుల కుటుంబానికి ఒక్కొక్కరికి 5000 వేలు చొప్పున మొత్తం 10వేల రూపాయలు మృతుల కుటుంబ సభ్యులకు రంబాల.కార్తీక్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పూనేం. వెంకటరావు , సొందే.రమేష్, బుద్దుల .నాగేష్ వాసం.ధర్మరాజు గ్రామ పటేల్ సవలం. రామయ్య పాల్గొన్నారు

## కార్మికులు ఎవరు కూడా అధైర్య పడకండి మీ కుటుంబ సభ్యునిగా మీకు అండగా నేనున్నా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 02. రామగుండం జీడీకే ఓసి 5 లో గత రెండు రోజుల క్రితం క్యాంటీన్ విషయమై తలెత్తిన సమస్యపై ఎమ్మెల్యే కి, సిఎండి కి ఫిర్యాదు చేసిన లెటర్ లో స్థానిక ఉన్న కార్మికులు సంతకాలు చేసినందుకు అధికారులు కార్మికులకు నోటీసులు జారీ చేయడం జరిగింది.స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ కి ఫిర్యాదు చేస్తారా అంటూ నాయకులు పలువురు కార్మికులపై చర్యలు తీసుకుంటామని, గని మేనేజ్మెంట్ బెదిరింపులకు పాల్పడుతుందని, ఆదివారం ఐఎన్టియుసి నాయకులు జనగామ శ్రీనివాస్ గౌడ్, అరగంటి కృష్ణ, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి కలిసి, వినతి పత్రం ఇస్తూ వారి సమస్యని తెలియజేశారు.ఆదివారం హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి, ఆర్జీ 1 జిఎం తో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు. కార్మికులు ఆందోళన గురి కావలసిన అవసరం లేదని, కార్మికులకు ఇచ్చిన నోటీసులు వెంటనే రద్దు చేయాలని గని మేనేజ్మెంట్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

## నార్పల మండలంలో బిజెపి కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న టిడిపి నాయకులు ఆకుల విజయ్ కుమార్,, బాబు ,



నార్పల,(జనం రిపోర్టర్ ):2బి02బి2025 ఆదివారం నాడు నార్పల మండలం లో దుగుమర్రి రోడ్డు లో బిజెపి నార్పల మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన బిజెపి మండల కార్యాలయం ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా బిజెపి సీనియర్ నాయకుడు సందిరెడ్డి శ్రీనివాసులు బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి , జిల్లా నాయకులు గంగా రాజేష్ ,



జనసేన నాయకులు రామకృష్ణ , భాస్కర , బిజెపి ఉపాధ్యక్షులు దామోదర ,బిజెపి మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.అనంతరం తిక్క స్వామి దేవాలయం ఎదురుగా బిజెపి అసెంబ్లీ స్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆకుల విజయకుమార్ బాబు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర



అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని కింది స్థాయి కార్యకర్తలు కూడా సమన్వయంతో పనిచేయాలని, కూటమి మధ్య చిచ్చు పెట్టడానికి వైసీపీ ప్రభుత్వం సోషల్ మీడియా ద్వారా అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని కార్యకర్త కూడా వారి మాయమాటలు నమ్మవద్దని, నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలు పైన దృష్టి పెట్టాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏకూటమి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక గురువు మృతికి నివాళులు అర్పించిన నాయకులు





అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):టి పి సి సి రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజ్ గౌడ్ పెద్దనాన్న ఆధ్యాత్మిక గురువు తమ్మన్ గౌడ్ ( 94 ) మహారాజ్ శనివారం రాత్రి ఆయన అమరచింతలోని స్వగృహంలో శనివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే సోదరుడు వాకిటి శేషగిరి మాజీ ఎంపిటిసి, అడ్వకేట్ పసుల నీరజ్ అమరచింతలోని నాగరాజు గౌడ్ నివాసానికి చేరుకొని ఆధ్యాత్మిక గురువు తమన్ గౌడ్ కు నివాళులర్పించారు. ఆధ్యాత్మిక గురువు పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గౌడ సంఘం ,గీత కార్మిక సంఘం నాయకులు ఆధ్యాత్మిక గురువు మృతికి సంతాపం ప్రకటించారు.

## అంకితభావం గల పార్టీ బిజెపి పార్టీ - మండల అధ్యక్షుడు వడ్డీ ప్రభాకర్ రెడ్డి




నార్పల ఫిబ్రవరి 2 (జనం రిపోర్టర్) మండల కేంద్రంలోని తిక్క స్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన శింగనమల అసెంబ్లీ స్థాయి సమావేశంలో మండల అధ్యక్షుడు వడ్డీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ యొక్క సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరానని, తాను రిటైర్ ఆర్మీ పోలీస్ అని అక్కడ ఎంత క్రమశిక్షణతో విధి నిర్వహణను చేస్తామో అలాంటి క్రమశిక్షణ బిజెపి పార్టీలో ఉంటుందని తెలిపారు. 1980లో బిజెపి పార్టీ ప్రారంభించినప్పుడు ఒక్క సీటు కూడా లేదని, 1984లో బిజెపి పార్టీ రెండు చోట్ల ఒకటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని హనుమకొండ, గుజరాత్లో ఒక ప్రాంతమని తెలిపారు, కానీ ప్రస్తుతం బిజెపి పార్టీ బలం దేశవ్యాప్తంగా ఇరవై రాష్ట్రాల పైచిలుకు అధికారంలో ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం యొక్క బలాన్ని చూసి ఓర్వలేక వైసీపీ ప్రభుత్వం కుట్రలు పడుతుందని, కూటమి ప్రభుత్వం మధ్య చిచ్చు పెట్టడానికి వైసీపీ ప్రభుత్వం కొన్ని కోట్లు ఖర్చుపెట్టి సోషల్ మీడియా ద్వారా పన్నాగాలు పడుతుందని తెలిపారు. మమ్మల్ని ఎంత తొక్కితే అంత వేగంగా పైకి లేస్తామని తెలిపారు. నార్పల మండల అధ్యక్షునిగా తమను ఎంపిక చేసినందుకు బిజెపి పార్టీ అధిష్టానానికి, జిల్లా మాజీ అధ్యక్షుడు సంధి రెడ్డి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, జిల్లా మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే శివ శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దామోదర్, టిడిపి పార్టీ మండల నాయకులు ఆకుల విజయకుమార్ బాబు, మండల జనసేన పార్టీ కన్వీనర్ గంజికుంట రామకృష్ణ,భాస్కర్, శ్రీనివాసులు, కాశీ విశ్వనాథ్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్ (జనం రిపోర్టర్ ):రుద్రగూడెం జెడ్ పి ఎస్ ఎస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2004-005 సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు 20 ఏళ్లు పూర్తి కావడంతో సమ్మేళన కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు. వరంగల్ , హైదరాబాద్ బెంగళూరు , హైదరాబాదు, బెంగుళూరు, తదితర ప్రాంతాల్లో స్థిరపడిన 50 మంది పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం దివంగతులైన ఉపాధ్యాయురాలు రమాదేవి , ఆత్మశాంతి కోసం నివాళులర్పించారు. పాఠశాల హెచ్ఎం సరోజినీ దేవి అనిత రాణి వేడుకలను ప్రారంభించారు. అప్పటి ఉపాధ్యాయులు రామ రావు, రాజిరెడ్డి, సదయ్య, గిరిధార చారి,లను శాలువ, పూలమాలలతో సన్మానించారు.అనంతరం వారి చిన్నతనంలో చేసిన చిలిపి పనులను నెమరు వేసుకున్నారు.నాడు మేము చదువుకున్న పాఠశాలకు భవిషత్తులో ఏ అవసరం వచ్చిన తమవంతు సహాయం చేసి ఋణం తెరుచుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు కాగితపు పూర్ణ చంద్ర చారి, కుస రాజు, సాయి రాజు, ఆర్. రాజు, సవిత, సమతా, మేనక, అనూష తదితరులు పాల్గొన్నారు.**

# పేదల పార్టీ బిజెపి పార్టీ - జిల్లా అధ్యక్షుడు కొనకండ్ల రాజేష్





నార్పల / ఫిబ్రవరి 2 (జనం రిపోర్టర్ ) మండల కేంద్రంలోని తిక్క స్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన బిజెపి అసెంబ్లీ స్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షులు కొనకండ్ల రాజేష్ బిజెపి పార్టీ అమలు చేస్తున్న పథకాల గురించి తెలియజేస్తూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వెనకబడిపోయిందని, రాష్ట్ర పరిపాలనలో ఎంతో అనుభవము గల వ్యక్తిని ముఖ్యమంత్రి స్థాయిలో కూర్చోబెట్టడం, రాష్ట్రానికి అవసరమయ్యే ఆర్థిక వనరులన్నీ దాదాపుగా కేంద్ర ప్రభుత్వం నుండే వస్తూ ఉండడం అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల వ్యవధిలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం యొక్క కలయికను చూసి ఓర్వలేక వైసిపి పార్టీ సోషల్ మీడియా ద్వారా కుట్ర పడుతోందని, వైసిపి పార్టీ మాయ మాటలను ఎవరు నమ్మొద్దని, కూటమి మధ్య చిచ్చు పెడితే త్వరగా తాము అధికారంలోకి రావచ్చని భ్రమలో వైసిపి పార్టీ ఉందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం కేంద్రం గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద పూర్తిగా ఉచితంగా అందిస్తుందని, రైతన్నలందరికీ బాసటగా నిలవడం కోసం పిఎం కిసాన్ యోజన పథకం ద్వారా రైతులకు సంవత్సరానికి ఆరు వేల రూపాయలను ఇస్తుందని తెలిపారు. బిజెపి పార్టీ పేదల పార్టీ, బిజెపి పార్టీ కుటుంబ పార్టీ కాదని తెలిపారు. కూటమి ప్రభుత్వం మరొక 20 సంవత్సరములు అధికారంలో ఉండాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు అలాగే కూటమి పార్టీకి చెందిన కార్యకర్తలు అందరూ కూడా కాలసిగట్టుగా సమన్వయంతో సముచిత నిర్ణయాలు తీసుకొని ప్రజలకు బాసటగా నిలవాలని కోరారు. బిజెపి పార్టీ క్రమశిక్షణ గల పార్టీ ఈ సమావేశంలో జిల్లా బిజెపిమాజీ అధ్యక్షుడు సంధి రెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏ పార్టీ అయినా సమావేశం ప్రారంభం అవగానే వారి పార్టీ పేరుతో ఆరంభమవుతుందని కానీ ఒక్క భారతీయ జనతా పార్టీ సమావేశం ప్రారంభంలో భారత్ మాతాకీ జై అన్న నినాదంతో ప్రారంభమవుతుందని, ఈ సంస్కృతి ఏ పార్టీలోనూ లేదని తెలిపారు. భారత్ మాతాకీ జై అనగా భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి జయము కలగడమని తెలిపారు. ప్రస్తుత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయినప్పటి నుంచి మన దేశం నిర్విరామంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. భారతదేశంలోనే ఎక్కువమంది పార్టీ సభ్యత్వం గల పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం బిజెపి పార్టీనే, ఇప్పటివరకు బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకున్న వారి సంఖ్య 20 కోట్ల మందని, దేశవ్యాప్తంగా ప్రజాప్రతినిధుల సంఖ్య 1500 మంది పై మాటే అని, అలాగే రాజ్యసభ ఎంపీలు, లోక్ సభ ఎంపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు గ్రామ సర్పంచులు ఇలా బిజెపి పార్టీ విస్తృతంగా గ్రామ గ్రామాలకు విస్తరించిందని తెలిపారు. నార్పల మండలంలో ఏర్పాటు చేసిన బిజెపి నూతన పార్టీ కార్యాలయ ప్రారంభానికి కృషిచేసిన వడ్డీ ప్రభాకర రెడ్డిని అభినందిస్తూ, నార్పల మండలంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా, ఆ సమస్యను మండల వ్యాప్తంగా ఉన్న కూటమి నాయకులను సమన్వయంతో కలుపుకొని సమస్య పరిష్కార దిశగా వెళ్లాలని సూచించారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సు బత్తుల రాజశేఖర్ ని గెలిపించాలని కోరుతూ శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా




ఏలేశ్వరం,(జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో టిడిపి కార్యాలయం వద్ద గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి పార్టీల తరపున పోటీ చేస్తున్న పేరా బత్తుల రాజశేఖర్ ని గెలిపించాలని కోరుతూ నియోజవర్గ వ్యాప్తంగా ఎన్డీఏ కూటమి శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.. అందులో భాగంగా నేడు ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో నిర్వహించిన అవగాహన సదస్సుకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో జరిగిన విధ్వంసాలను అధిగమించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పోలవరం, అమరావతి, రైల్వే జోన్, విశాఖ ఉక్కు వంటి అనేక అంశాల్లో మెరుగైన ఫలితాలను పొందడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.. యువత భవిష్యత్తు కోసం ,భావితరాల ప్రగతి కోసం ప్రణాళికలు వేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్ళాలి అనే అంకితభావంతో పనిచేసే వ్యక్తులు మనకు నాయకులు గా ఉండడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని సత్య ప్రభ అన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ గానీ, దావోస్ వేదిక గా రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు చంద్రబాబు నాయుడు చేసిన కృషి గాని, ఈ రాష్ట్ర యువత పట్ల వారికున్న అంకితభావానికి నిదర్శనమని ఎమ్మెల్యే అన్నారు..ఎన్డీఏ కూటమి పనితీరు చూసి ఆ పార్టీల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజశేఖర్ కి పట్టబద్రులు అందరూ మద్దతు ప్రకటించాలని కోరారు.వారి పేరు ఎదురుగా ఒకటి నెంబర్ వేసి వారికి అఖండ విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎన్ డి ఏ శ్రేణులు పాల్గొన్నారు.

## తండాలు,గ్రామాల రోడ్లను అడ్డుకున్న కాంగ్రేస్ పై బీఆర్ఎస్ నేత,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఫైర్



వరంగల్ (జనం రిపోర్టర్ ): కేసీఆర్ పాలనలో తాను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో మారుమూల తండా,గ్రామాలకు లింకు రోడ్లను మంజూరు చేయటం జరిగింది. సదరు పనులు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే టెండర్లు పూర్తై కంకర పోసిన దశలో పనులు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక శాసనసభ్యులు ముందుచూపు లేకుండా,ఒక విజన్ లేకుండా పనులను రద్దు చేయటం జరిగింది.పనుల నిలుపుదలతో తండాల,గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రేస్ ప్రభుత్వ చర్యలతో 100 కి.మి మేర రోడ్ల పనులు నిలిచిపోయి.మెటల్ తేలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.కంకర తేలిన రోడ్లతో ప్రమాదాలు జరిగి గాయాల పాలవటం,మృత్యువాత పడ్డ సంఘటనలు ఇటివల నియోజకవర్గంలో చూసాం. ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్దతి కాదు.అభివృద్ధి అనేది నిరంతరమైనది.రోడ్ల పనులు రద్దు చేయడం ప్రజాస్వామ్యంలో హేయమైన చర్య. పంచాయతీ ఎన్నికల పేర కాంగ్రేస్ ప్రభుత్వం మొదలెట్టిన డ్రామాను ప్రజలు పసిగట్టారు. గ్రామాల్లో,తండాల్లో రోడ్ల పనులను రద్దు చేసి ఏ మొహం పెట్టుకుని రేపు గ్రామాల్లో ఓట్లకు వస్తారో గ్రామ ప్రజలే మీకు తగిన బుద్ది చెబుతారు. రోడ్ల పనులు అర్థాంతరంగా ఆపేసి, నిదులు మల్లించి సొంత కాంట్రాక్ట్ పనుల కోసం వాడుకుంటున్నారు. గ్రామాల్లోకి వచ్చి ఎమ్మెల్యే సమాదానం చెప్పాలి,మీ ఈ చర్యలకు బారీ మూల్యం చెల్లించుకోకతప్పదు. గత ప్రభుత్వంలో పాకాల మున్నేరు వాగు మీద మూడు బ్రిడ్జిలు మంజూరు ఇచ్చి,టెండర్లు పూర్తి చేస్తే కాంగ్రేస్ వచ్చినాక మూడు తట్టడు మట్టి కూడా తీయలేదు ఎందుకని సమాధానం చెప్పాలి ఎమ్మెల్యే మాధవరెడ్డి. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, మాజీ వైస్ ఎంపీపీ,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు పాల్గొన్నారు.

## ఆకెనపల్లి గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించగా 50 మంది యువతకు టి-షర్ట్ పంపిణీ... -గాదె సుధాకర్....




రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 02. ఆకెనపల్లి గ్రామానికి చెందిన సుమారుగా 50 మంది యువకులకు వాలీబాల్ ఆడటం కోసం టి – షర్ట్ లు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని గాదె సుధాకర్ పేర్కొన్నారు.అంతర్గాం మండలం మండలం లోని ఆకెనపల్లి గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ సందర్భంగా యువత ను ప్రోత్సహించడానికి , యువకులు చెడు మార్గంలో ప్రయాణించకుండా ఆటల వైపు యువకులు వెళ్లే విధంగా , ఆటల వలన యువకులకు వచ్చే గుర్తింపును వివరిస్తూ, ఆటల వలన యువత దృఢమైన నిర్ణయాలు తీసుకుంటారు అని యువత ఆరోగ్యంగా ఉండడానికి కూడా ఆటలు చాలా ఉపయోగకరమైనవి, అంతేకాకుండా యువకులు మంచి ఆటలు ఆడటం వలన యువత దృఢంగా ఉంటారని గాదె సుధాకర్ తెలిపారు. భవిష్యత్తులో మీకు ఇంకా ఎలాంటి అవసరం ఉన్న నన్ను కలువండి , మన ఆకెనపల్లి గ్రామ అభివృద్ధి కోసం మనం అందరం కలిసి పని చేద్దాం అని, యువకులకు అండగా నేను ఉంటా అని భరోసా ఇచ్చిన గాదె సుధాకర్.ఈ సందర్భంగా ఆకెనపల్లి గ్రామ యువకులు గాదె సుధాకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అడ్లూరి బాణయ్య, టీ షార్ట్స్ స్పాన్సర్ గాదె సుధాకర్, మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీను, ఆర్గనైజర్ సామల కుమార్,ఆగ్గి భుమేష్, సామల హరీష్,అడ్లూరి కర్ణాకర్,మాజీ సర్పంచ్ ముక్కెర శ్రీను, మర్రి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్టారి పదవీ విరమణ సన్మానోత్సవం సన్మానోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా.



ఏలేశ్వరం(జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఈరోజు ఏలేశ్వరం లోని ఎన్ కన్వెన్షన్ లో జరిగిన కట్టా సూర్య ప్రకాశరావు మాస్టారి పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురుః బ్రహ్మ, గురుః విష్ణు,




గురుః దేవో మహేశ్వరః అంటూ గురువును సాక్షాత్తు ఆ భగవంతునితో పోలుస్తారని అటువంటి వృత్తిలో ఉన్న మీరంతా ధన్యులని అన్నారు. ఈ సృష్టిలో ఎంత పంచినా తరగనిది జ్ఞానమని, అటువంటి జ్ఞానాన్ని ఎందరికో అందిస్తూ తన శిష్యుడు తనకంటూ ఎత్తుకు ఎదగాలని కోరుకునే వ్యక్తి ఒక్క గురువేనని అన్నారు. పదవీ విరమణ అనేది ఒకింత బాధతో కూడిన సంతోషమని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కూటమి నాయకులు మాస్టారితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

## మాదంశెట్టి వారి కళ్యాణ మహొత్సవంలో మిగిలిన భోజనాన్ని నిరుపేదలకు పంపిణీ



పొదిలి (జనం రిపోర్టర్ ):దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేముసైతం అనే కార్యక్రమంలో భాగంగా ఫుడ్ కలెక్షన్ మొదలుపెట్టిన విషయం తెలిసిందే ఈ ఈ కార్యక్రమంలో భాగంగా పొదిలి లోని శ్రీ మంజునాథ కళ్యాణ మండపంలో ఎప్పుడు కార్యక్రమం జరిగిన మిగిలిన భోజనాన్ని తప్పనిసరిగా ఫౌండేషన్ సభ్యులకు ఇస్తున్నారు ఎప్పటిలాగానే ఈరోజు మాదంశెట్టి వారి పెళ్లి సందడిలో వందమందికి భోజనం మిగిలిందని ఫౌండేషన్ నిర్వాహకులకు తెలియజేయడం జరిగింది ఫౌండేషన్ నిర్వాహకులు భోజనాన్ని భద్రపరిచి పొదిలి కాలేజీ రోడ్లోని ఏరియాలో పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, బ్రహ్మారెడ్డి, రాధా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## స్పార్క్ చైర్మన్ సాయి సందీప్ కు విశిష్ట సేవరత్న పురస్కారం




ఏలేశ్వరం,(జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా ఏలేశ్వరం కు చెందిన స్పార్క్ సైంటిఫిక్ ప్రోగ్రాం ఫర్ అకడమిక్ అండ్ రీసెర్చ్ క్యూబ్ చైర్మన్ ఎస్ సాయి సందీప్ కు ఆదివారం రాజమండ్రిలో సితార గ్రాండ్స్ ఫంక్షన్ హాల్ నందు ( ఎం ఎస్ టి ) విశిష్ట సేవరత్న పురస్కారంఅందజేశారు. 2025 ను ప్రముఖులు ట్రస్ట్ ఫౌండర మేడిది వెంకటేశ్వరరావు చేతులమీదుగా ఈ అవార్డు అందజేశారు , ఇప్పటికే స్పార్క్ సాంకేతిక పరిజ్ఞానంపై మారుముల ప్రాంతాల్లో వివిధ వర్గాల ప్రజలకు అవగాహన కల్పిస్తూ సైబర్ నేరాలపై ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి అందరికీ అవగాహన కల్పిస్తూ సైబర్ నేరాల నుండి ఎలా రక్షించుకోవాలో అనే అంశాలపై వర్క్ షాపులు సెమినార్లు నిర్వహించి పోలీస్ శాఖతోపాటు వివిధ శాఖలతో సమాజం కోసం కలిసి పని చేస్తున్నారు అని, సాయి సందీప్ గారు చేస్తున్న ఈ సామాజిక సేవా కార్యక్రమాలును చూసి గుర్తించి మేడిది సుబ్బయ్య ట్రస్ట్ ఘనంగా విశిష్ట సేవారత్న పురస్కారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయసులో చిన్న వారైనా చేసే కార్యక్రమాలు చాలా పెద్దవని ఇప్పుడు ఉన్న యువత సాయి సందీప్ ని ఆదర్శంగా తీసుకోవాలని ప్రశంసించారు, ఈ స్పార్క్ బృందం సైన్స్ అండ్ టెక్నాలజీ పై చాలా కార్యక్రమాలు నిర్వహించి మూఢనమ్మకాలను తరిమికొట్టడానికి నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు మన ఆంధ్ర రాష్ట్రంలో మరి ఎక్కడ లేని విధంగా నిర్వహిస్తారు అని, విశ్వవిద్యాలయాలులో మరియు కళాశాలలో చాలా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను సాంకేతికంగా ముందుకు తీసుకు వెళ్తున్నారు అని ,వీరు చేసే ప్రతి కార్యక్రమం సమాజానికి చాలా ఉపయోగపడుతుందని ఇప్పటికే చాలా కార్యక్రమాలు చేసి స్పార్క్ చైర్మన్ సాయి సందీప్ కి చాలా అవార్డులు ప్రశంసలు అందుకున్నారని ఈ విశిష్ట సేవారత్న పురస్కారంతో ఇతన్ని పురస్కరించుకోవడం మా ట్రస్ట్ యొక్క అదృష్టమని సాయి సందీప్ గారు లాంటి వారు అరుదుగా ఉంటారని ఇలాంటి వారు మన మధ్యలో ఉండడం చాలా అదృష్టం అని మరిన్ని మంచి కార్యక్రమాలు చేసి సమాజానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని వక్తలు కొనియాడారు,ఈ సందర్భంగా సాయి సందీప్ మాట్లాడుతూ తల్లిదండ్రులే నాకు ఆదర్శమని వారి ప్రోత్సాహంతోనే ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తామని మా స్పార్క్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి మాకు ఈ పురస్కారం ఇవ్వడం చాలా ఆనందకరమని అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు

## ఇస్రో వంద ప్రయోగాల విజయవంతంపై హర్షం

పెదకాకాని (జనం రిపోర్టర్ ):ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇస్రో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలి ఇస్రో రీసెర్చ్ విభాగాల పరిధి పెంచాలి స్టార్ట్ అప్‌లకు ప్రోత్సాహకాలు ప్రకటించాలి యువిక కార్యక్రమం దేశం వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో అమలు చేయాలి మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ కొర్రపాటి సురేష్ లేఖభారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో వంద ప్రయోగాల విజయవంతంపై మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ కొర్రపాటి సురేష్ హర్షం వ్యక్తం చేశారు.నాసా సెటి మాదిరిగా దేశంలో వివిధ రీసెర్చ్ విభాగాలు ఏర్పాటు చేయాలని వాటికి అనుసంధానంగా స్టార్ట్ అప్‌లను కూడా ప్రోత్సహించాలని కోరారు రాబోయే రోజుల్లో భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఇస్రో వెన్నుదన్నుగా నిలబడబోతుందని యువ శాస్త్రవేత్తల ఆలోచనలు కూడా పరిగణనలోకి తీసుకునేలా వాలంటరీ విభాగం ఏర్పాటు చేయాలని కోరారు.యువిక కార్యక్రమం దేశం వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో అమలు చేసేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేయాలని కోరారు తద్వారా విద్యార్థి దశ నుండే శాస్త్రవేత్తలు గా ఎదగాలనే ఆసక్తి కలుగుతుందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇస్రో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని దేశంలో యువత ఆలోచనలు వృధా కాకూడదని నైపుణ్యంతో సైన్స్ అండ్ టెక్నాలజీకి చేరువ చేయడం వల్ల ఉపాధి అవకాశాలు వారే సృష్టించగలరని తెలిపారు.ఇస్రో ప్రయోగాల పరిధి పెంచడం వలన దేశంలో యువత నైపుణ్యంతో స్పేస్ ఎక్స్ నాసా మించిన ఆలోచనలు ఆవిష్కరణలు చేయగలరని తద్వారా ప్రపంచ దేశాల దృష్టి ఆకర్షించడంతో దేశం ఆర్థిక వ్యవస్థకు ఇస్రో వెన్నుదన్నుగా నిలబడబోతుందని మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ కొర్రపాటి సురేష్ ఇస్రో ఛైర్మన్ డాక్టర్ డి.వి.నారాయణన్ గారికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

## పెద్దాపూర్ మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి నగదు విరాళం యాదవ సంఘం అధ్యక్షులు జే యాదవ్



జూలపల్లి,(జనం రిపోర్టర్ ):జూలపల్లి మండలంలోని, పెద్దాపూర్ గ్రామంలో గల వంద సంవత్సరాలకు పైగా స్వయంభుగా వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి హైదరాబాద్ వాస్తవ్యులు అయినటువంటి గుడి లాస్య వెంకటేష్ రెడ్డి యొక్క కుమార్తె హన్సిక రెడ్డి, గుడి లక్ష్మి వీరారెడ్డి దేవాలయం యొక్క అభివృద్ధికి ఒక లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారమైన ఆ దేవదేవుడు శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు జే కె యాదవ్, యాదవ సంఘం పెద్ద మనుషులు, దాడి రమేష్, అమ్ముల రాయమల్లు, సంధ్యవేని రాజయ్య,జెల్లా కొమురయ్య,సంధ్య వేణి రమేష్, ధాడి నాగరాజు, దాడి మల్లయ్య, అమ్ముల గంగయ్య, దాడి సాగర్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఈ రహదారిని వెళ్లాలంటే ప్రజలకు హడలే...





పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ కు వెళ్లే రహదారిలో ప్రయాణికులు, సామాన్య ప్రజలు వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో మద్యం దుకాణం ఉండటంతో మద్యం ప్రియులు అక్కడే తిష్టవేసి రైల్వే రహదారిలో ఉన్న డివైడర్ పై గుంపులు గుంపులుగా మద్యం సేవించి విచ్చలవిడిగా వివిధ విన్యాసాలు చేస్తూ ప్రజలను ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మద్యం షాపులో కొనుగోలు చేసి తీసుకువెళ్లాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్న పెద్ద సంఖ్యలో మద్యం ప్రియులు అక్కడే త్రాగుతున్నారు. ఈ ప్రాంతంలో నిబంధనలను అమలు జరిగేలా ఎక్సైజ్ అధికారులతో పాటు పోలీసు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాల్సింది నిమ్మ కుండి పోవటం పై సామాన్యులు ప్రాణాలు అరచేతిలో పట్టుకొని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో వివిధ అసాంఘిక సంఘటనలు జరిగాయని పత్రిక ముఖంగా కథనాలు ప్రచురించిన అధికారులు షరా" మామూలే"చందనంగా మారారు. పొన్నూరు పట్టణం నుంచి నిడుబ్రోలు క్యాబినెట్ వెళ్లే స్త్రీలను ఈ ప్రాంతంలో గొడవలు చేస్తున్నారని పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. మద్యం షాపులో గ్లాసులు ,వాటర్ బాటిల్స్ వాళ్లే విక్రయించటంతో మద్యం ప్రియులు అక్కడే త్రాగి గొడవలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అసాంఘిక చర్యలను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## విశ్వ భారతి హై స్కూల్ లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




ఆత్మకూర్ (వనపర్తి ప్రతినిధి) (జనం రిపోర్టర్ ):ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని విశ్వ భారతి ఉన్నత పాఠశాలలో 1997, 98 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పదవ తరగతి చదివిన విద్యార్థులంతా ఒక దగ్గర చేరి తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఆనాడు పాఠశా లలో జరిగిన పాత సంఘటనలను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీనివాస్ ,దశరథ్, మాధవరావు ,అగ్రిప్ప, రఫీ, లను ఘనంగా



శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వపు విద్యార్థు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఆనాడు క్రమశిక్షణతో పాఠాలు చెప్పి తమ జీవితానికి ఒక దారి చూపిన ఉపాధ్యాయుల కు రుణపడి ఉంటామన్నారు. ఎక్కడెక్కడో స్థిరపడ్డ వారంతా పాఠశాలకు చేరుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం ఆనాడు పాఠాలు చెప్పిన ఉపాధ్యా యుల విద్యార్థులు కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు జయంత్, నరసింహారెడ్డి, అనంతయ్య, అనసూయ, రాజశ్రీ, సతీష్, వినయ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ తోపాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టభద్రులారా..అవకాశమివ్వండి అండగా ఉంటా...
## స్థానికుడిగా నాకు మద్దతిచ్చి ఆశీర్వదించండి

ప్రతి పట్టభద్రునికి చేదోడు వాదోడుగా ఉంటా..

కాంగ్రెస్ పార్టీ నేత్రుత్వంలో,సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనే అభివృద్ధి సాధ్యం

ఆత్మీయ సమ్మేళనంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి



కరీంనగర్ (జనం రిపోర్టర్ ):స్థానికుడినైన నాకు మద్దతివ్వండి అందుబాటులో ఉండి సేవలనదిస్తాను అంతేకాని పారాషూట్ లీడర్లకు మద్దతు ఇచ్చి మోసపోవద్దని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం రోజున చొప్పదండి లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో పట్టభద్రులను ఉద్దేశించి మాట్లాడుతూ....స్థానికుడిని అయిన తనకు మద్దతు ఇచ్చి భారీ మెజారిటీతో గెలుపొందిస్తే నిరుద్యోగుల పట్ల ప్రశ్నించే గొంతుకనవుతానని అన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల కృషికి పాటుపడతానని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం రోజున చొప్పదండి మండల కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్



పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చి యువతకు భరోసా కల్పించిందని రానున్న నాలుగేళ్లలో తెలంగాణ తెలంగాణ అభివృద్ధి చెందుతుందని ఆశా బావ వ్యక్తం చేశారు.తనపై నమ్మకం ఉంచి తనకు మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకి ఏఐసీసీ పెద్దలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కి ధన్యవాదాలు తెలియజేశారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కలుపుకొని ముందుకు వెళ్తానని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో తూతూ మంత్రంగా మెడికల్ కాలేజ్ మంజూరు చేసిమంజూరు చేసి మౌళిక సదుపాయాలు మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మూడు లక్షల 50 వేల ఓట్లలో ధీమా వ్యక్తం చేశారు.తను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రతి పట్టభద్రునికి చేదోడు వాదోడుగా ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.తాను నాలుగు జిల్లాల పరిధిలో పర్యటించానని ప్రతి ఒక్కరూ తనకు అండగా ఉంటారని నరేందర్ రెడ్డి జీవిత ప్రయాణంలో ఓటమి లేదని కచ్చితంగా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో కర్ర సత్యప్రసన్నారెడ్డి గుర్రం భూమిరెడ్డి ,చిలుక రవీందర్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం హనుమంత రెడ్డి, రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీగా గెలిచి సోనియాగాంధీకి గిఫ్ట్ ఇస్తా.
## పాత్రికేయుల సమావేశంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



కరీంనగర్, (జనం రిపోర్టర్ ):రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తాను ఎమ్మెల్సీగా గెలిచి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గిఫ్ట్ గా ఇస్తానని పట్టభద్రులు ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం ఉంచి పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిందని.. తనకు సహకరించిన ఢిల్లీ పెద్దలకు రాష్ట్ర నాయకత్వానికి రుణపడి ఉంటానని వెల్లడించారు.. ఎమ్మెల్సీ ఎన్నికలకు మరో 23 రోజులే మిగిలి ఉన్నందున ప్రతి కాంగ్రెస్ కార్యకర్తతో మమేకమై ముందుకు సాగుతానని తెలిపారు... ఎమ్మెల్సీ ఎన్నికలు ఉత్తర తెలంగాణ చరిత్రను మార్చే విధంగా ఉండాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తన గెలుపులో పాలుపంచుకోవాలని కోరారు... సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఈ ఎమ్మెల్సీ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని.. ఉచితంగా తాను విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు... గత 34 సంవత్సరాలుగా తాను విద్యారంగంలో తెలంగాణ అయితే రాణించానో.. ఏడాది కాలంలో సీఎం రేవంత్ రెడ్డి గారు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు... ఉత్తర తెలంగాణలో కరీంనగర్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని.. ప్రభుత్వం మెడికల్ కళాశాల మంజూరు చేసిందని మౌలిక సదుపాయాలు మాత్రం మరిచిపోయిందని ఎద్దేవా చేశారు.. గత ఐదు నెలలుగా ఎమ్మెల్సీ పరిధిలోని 42 నియోజకవర్గాలు పర్యటించాలని.. సమస్యలు తన దృష్టికి వచ్చేయని పట్టభద్రుల సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా ముందుంటానని పేర్కొన్నారు.. కాంగ్రెస్ కారం లోకి వచ్చిన ఏడాదిలోనే 55000 ఇచ్చి యువతకు భరోసా కల్పించిందని గుర్తు చేశారు... కరీంనగర్ వాహన యూనివర్సిటీ పరిధిలో లా కాలేజ్ తోపాటు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తానని ప్రభుత్వం ప్రకటించడం ఆనందంగా ఉందని అన్నారు.. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తారని అన్నారు..ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకార భాస్కర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాజీ కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి కాశిరెడ్డి శ్రీనివాస్ శ్రావణ్ నాయక్ మునిగంటి అనిల్, ఫహాద్ గండి రవీందర్ వెన్నం రజిత రెడ్డి షబానా శరణ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపాలిటీ
## కేంద్రంలో స్ట్రీట్ వెండర్స్ యాక్ట్ అమలు చేయాలి.



చొప్పదండి, (జనం రిపోర్టర్ ):చొప్పదండి పట్టణం లో బీఎం ఎస్ ఆధ్వర్యంలో వీధి వ్యాపారుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బీఎం ఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్ హాజరయి మాట్లాడుతూ....చొప్పదండి పట్టణం ను ఆదారం చేసుకుని చాల కుటుంబాలు వీది వ్యాపారం ద్వారా తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు.వీరికి ప్రభుత్వం నుండి గాని ఇతరత్రాగాని ఎలాంటి సహాయసహకారాలు ఉండవు.అదేవిధంగా నగరంలో స్ట్రీట్ వెండర్స్ ఆక్ట్ ను అమలు పరచాలని కోరుతున్నాము.పట్టణంలో స్ట్రీట్ వెండర్స్ సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అందుబాటులోకి తీసుకురావాలి.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న %బావీ% స్వానిది లోన్లు కూడా అందరికీ అందడం లేదు,వారికి మున్సిపల్ శాఖ అందించే స్ట్రీట్ వెండర్స్ కార్డులు సకాలంలో అందడం లేదు.పట్టణంలో పోలీసు,మున్సిపల్ మరియు ట్రేడ్ యూనియన్ లతో కలిసి వెండింగ్ కమిటి ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్,నాయకులు గంగు శ్రీనివాస్,రాజు,రవి,వీది వ్యాపారులు పాల్గొనడం జరిగింది.

## కార్పొరేట్ బడా బాబుల అనుకూల బడ్జెట్
## సామాన్య ప్రజలకు తీవ్ర నిరాశ
## వ్యవసాయరంగాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్




వరంగల్ ((జనం రిపోర్టర్ ):ఎం సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి .....కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్, బడా బాబుల అనుకూల బడ్జెట్ గా ఉందని , సామాన్య ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించిందని ఎం సిపిఐ యు వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు .ఈ సందర్భంగా నర్సంపేట మండలం , మాదన్నపేట గ్రామంలో ఎం సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు .బిజెపి అనుకూల రాష్ట్రాలకు వేలాది కోట్ల రూపాయలు కేటాయించి , తెలంగాణకు మొండి చేయి చూపిందన్నారు .ఉద్యోగాల కల్పన ప్రస్తావన లేకుండా , వ్యవసాయ రంగంపై గతంలో ఉన్న ఎరువుల సబ్సిడీ తగ్గిందన్నారు .23 వేల కోట్ల రూపాయలు బిజెపి అనుకూల రాష్ట్రాలకు కేటాయించి , తెలంగాణకు అరా కొర నిధులతో సరిపెట్టిందన్నారు .26వేల కోట్లు రాష్ట్రం నుండి కేంద్రానికి పన్నుల రూపంలో చెల్లించిన ఈ రకంగా వివక్ష చూపడం తెలంగాణ రాష్ట్రంపై ఉన్న కపట ప్రేమ అర్థమవుతుందన్నారు .తెలంగాణకు నిధులు రాబట్టడంలో బిఆర్ఎస్ , బిజెపి , కాంగ్రెస్ ఎంపీలు ఘోర వైఫల్యం చెందారన్నారు .ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా ఫలితం శూన్యమైందని మండిపడ్డారు .ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను సవరించి తెలంగాణకు అధిక నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు .ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య , గ్రామ పార్టీ కార్యదర్శి అనుమాల రమేష్ ,గుర్రం రవి , ఆకుల రాజేందర్ పాల్గొన్నారు .

## సిగ్గు శరం లేని తెలంగాణా
## బీజేపీ ప్రజా ప్రతినిధులు కేంద్రాన్ని నిలదీయాలి

చేవెళ్ల కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్ డిమాండ్..!!



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):ప్రస్తుత కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన తీవ్ర అన్యాయానికి నిరసనగా ఇక్కడి నుండి మాయ మాటలు చెప్పి గెలుపొందిన 8 మంది ఎంఎల్ఏ లు, 8 మంది ఎంపీ లు, తమను నమ్మి ఓట్లు వేసి గెలిపించిన తెలంగాణ ప్రజల పక్షాన కేంద్రాన్ని నిలదీసి తమ చిత్త శుద్ధి ని నిరూపించు కోవాలని, లేని పక్షంలో సిగ్గు శరం లేని ద్రోహులుగా చరిత్ర లో మిగిలిపోతారని భీం భరత్ హెచ్చరించారు. సామాన్య రైతు, మధ్యతరగతి వారు పది వేలు బ్యాంకు రుణం**



**తీసుకుని చెల్లించక పోతే వారి ఇంట్లో వారిని అవమాన పరిచే అధికారులు, గుజరాత్ దొంగలు, దోపిడీ దారులు వ్యాపారం ముసుగులో వేల కోట్లు దోచుకొని దర్జాగా దేశం దాటి పారి పోతుంటే, వారి పై చర్యలు తీసుకోక పోగా, వారి వేల కోట్ల రుణాలను నిస్సిగ్గుగా మాఫీ చేస్తున్న అవకాశ వాద దమన నీతి ని ప్రజా క్షేత్రం లో ఎండగడతామని తెలిపారు.తమ నాయకుడు రాహుల్ గాంధీ చెప్పినట్టు గబ్బర్ సింగ్ టాక్స్ పేరుతో అంటే జి ఎస్ టి పేరుతో ఒక పక్క తెలంగాణా రాష్ట్రం నుంచి దాదాపు 26 వేలకోట్లు వసూలు చేసుకున్న కేంద్రం అందులో రాష్ట్రానికి రావాల్సిన న్యాయమైన వాటా 13 వేల కోట్లను కూడా ఇవ్వక పోవడం దుర్మార్గ మైన ఫాసిస్టు చర్య అన్నారు. తమ కుంటి ప్రభుత్వానికి ఊత కర్రలు గా ఉన్న చంద్రబాబు, నితీష్ కుమార్ లు పాలిస్తున్న ఆంధ్ర, బీహార్ రాష్ట్రాలకు నిధులు కేటాయించి, 8 మంది ఎంఎల్ఏ కను, 8 మంది ఎంపీ లను గెలిపించిన తెలంగాణా రాష్ట్రానికి మాత్రం గాడిద గుడ్డు ని కేటాయించారని ఎద్దేవా చేశారు. ఇది నూటికి నూరు శాతం భారత రత్న అంబేద్కర్ గారు రాష్ట్రాలకి కేటాయించిన హక్కులను ఉల్లంఘించ డం అని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఇందుకు నిరసన గా రానున్న శని వారం నాడు రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసనను తెలియ చేసే కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పిలుపు నిచ్చిన నేపథ్యం లో ప్రలందరూ పాల్గొని ,తెలంగాణా ప్రజల నిరసన సెగ డిల్లీ కేంద్ర పెద్దలకు చూపించాలను పిలుపు నిచ్చారు ఈ సన్నాహక సమావేశం లో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , మొయినాబాద్మండల అధ్యక్షులు మాణయ్యా , వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి , ,కేబుల్ రాజు, బి, సత్యనారాయణ, మహేందర్ రెడ్డి , బిక్షపతి , మాజీ సర్పంచ్ వీరభద్ర , యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి , కే సంజీవరెడ్డి జి గణేష్ వీరభద్ర స్వామి కనగల రాజు సర్దార్ నగర్ మార్కెట్ డైరెక్టర్ కొత్త జైపాల్ రెడ్డి , బకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, జి నర్సింగ్ రావు , మాజీ జడ్పీటీసీ భాస్కర్ , కుమార్ యాదవ్ , హిమాయత్ నగర్ రమేష్ , అజీజ్ నగర్ మాజీ సర్పంచ్ రాజేందర్ యాదవ్ , మండల ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచ్లు అన్నీ సంఘాల అధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్ లు మాజీ ఎం పి టి సి లు యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ చైర్మన్మ్ లు , మహిళా నాయకులు తదితరులు , అభిమానులు పాల్గొన్నారు .....**

## జిల్లా వైస్ ప్రెసిడెంట్
## జన్మదిన వేడుకల లో పాల్గొన్న భీమ్ భరత్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: చేవెళ్ల ఫిబ్రవరి 2 (జనం రిపోర్టర్)రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు , చేవెళ్ళ మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగి రెడ్డి గారి జన్మదినోత్సవం సందర్భంగా వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపి శాలువా తో ఘనంగా సత్కరించి న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన బీమ్ భరత్ ....మరియు వీరితో పాటుగా పాల్గొన్న పి ఎ సి ఎస్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి , ముడిమ్యాల పి ఎ సి ఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ,మాజీ యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి, మద్దెల శ్రీనివాస్ , మధుసూదన్ గుప్తా ,మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ , సుశాంత్ , శంకర్ పల్లీ సీనియర్ నాయకులు ఎం డీ ఎజాజ్ , ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు .....

## ఫీజు చెల్లించలేదని విద్యార్థులను పాఠశాలకు రావద్దని
## పంపించేసిన శ్రీ సత్య సాయి గ్రామర్ హై స్కూల్..!!

ఫీజ్ కటే వరకు స్కూల్ కు రావద్దని పంపించేసిన పాఠశాలయాజన్యం..!!

ప్రైవేట్ విద్యా రంగం వ్యాపారంగా మారిపోతోందా..!!

ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీఖర్చులతో చదువులు భారం వసతులు అంతంతే.

ఇష్టారాజ్యంగా పెంచుతున్న యాజమాన్యాలు. కిమ్మనని విద్యాశాఖ అధికారులు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి : చేవెళ్ల ఫిబ్రవరి 2 (జనం రిపోర్టర్)ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతోంది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలో శ్రీ సత్య సాయి గ్రామర్ హై స్కూల్లో ఫీజు చెల్లించలేదని ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులను ఫీజ్ కంటే వరకు స్కూల్ కు రావద్దని పంపించేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.తల్లిదండ్రులు చెప్పిన వివరల ప్రకారం.శ్రీ సత్య సాయి గ్రామర్ హైస్కూల్ యాజమాన్యం విద్యార్థులను ఫీజ్ కట్టలేదని పాఠశాలకు రావద్దని, తెలిపారని గత వారం రోజులు నుండి ఇంటివద్దే ఉంటుందని తెలిపారు.ఉత్తమ బోధన పేరిట తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారని. వాపోయారు వివిధ వసతులు, తదితర కారణాలు చెప్పి.వేలల్లో ఫీజులు గుంజుతున్నారుప్రైవేట్ స్కూళ్లకు రికగ్నిషన్ మాత్రం ఇస్తూ ఫీజులు ఎంత వసూలు చేస్తున్నా చర్యలు తీసుకోవడం లేదు. తల్లిదండ్రులకు పిల్లల ఫీజులు తలకుమించిన భారంగా మారుతున్నాయి. అయినా విద్యా బోధనలో మాత్రం నాణ్యత పాటించడం లేదు. ఇన్ని ఇబ్బందులు ఎదురవుతున్నా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చేందుకు తల్లిదండ్రులు వెనకడుగు వేస్తున్నారు. దీన్నే ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు అనుకూలంగా మలుచుకుంటూ ఫీజులను వేలల్లో పెంచుతున్నాయి. సగటు కూలీ సైతం తామెంత కష్టపడైనా పిల్లలను ప్రైవేట్ సూళ్లలో చదివిస్తున్నారు. తాము పడుతున్న విధంగా భవిష్యత్తులో తమ పిల్లలు కష్టపడకూడదని ప్రైవేట్ విద్యకు మొగ్గు చూపుతున్నారు. సర్కారు బడుల్లో అన్నీ ఉచితంగా కల్పిస్తున్నా ప్రైవేట్ స్కూళ్లలో అడ్మిట్ చేస్తున్నారు. ఏటేటా ప్రైవేటు విద్యా సంస్థలను పుట్టగొడుగుల్లా తెరుస్తున్నారు. తల్లిదండ్రులను ఆకర్షించేందుకు టెక్నో, డిజిటల్, ఇంటర్నేషనల్, సెంట్రల్ సిలబస్, వంటి పేర్లు తగిలిస్తూ స్కూళ్లు ప్రారంభిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మేరకే ఏటా ఫీజులు తీసుకోవాలి. కానీ ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు నిబంధనలను అస్సలు పాటించడం యాజమాన్యాలు తల్లిదండ్రులతో మాట్లాడి అడ్మిషన్లు తీసుకొని ఆ తరువాత ఫీజు వసూల బాధ్యత టీచర్లపై తద్వారా విద్యార్థులపై నెడుతున్నరు . 'ఫీజు కట్టాలని మీ డాడీ, మమ్మీలకు చెప్పండి.అని టీచర్లు తరగతుల్లో విద్యార్థులకు చెప్పి ఫీజు వసూలు చేస్తున్నారు. ఫీజుల వ్యవహారం యాజమాన్యం, తల్లిదండ్రులకు సంబంధించిందని.ఇందులో టీచర్లు,విద్యార్థుల ప్రమేయం ఏమిటని తల్లిదండ్రులు అంటున్నారు. తరగతి గదుల్లో ఫీజుల ప్రస్తావనతో తోటి విద్యార్థుల మధ్య ఫీజు చెల్లించని వారిని వేలెత్తి చూపడం సరికాదని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మానవత్వం చాటుకున్న
## అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్

అమలాపురం:అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్ మానవత్వం చాటుకున్నారు. ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి పర్రపేటకు చెందిన కుంచె అనిల్ అనే వ్యక్తి కి శుక్రవారం రాత్రి లారి ఢీ కొని కాలు తెగి పడిపోవడంతో తీవ్ర గాయాలు అయి కాకినాడ లో ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యం చేయించేందుకు డబ్బులు లేక ఎదురు చూస్తూ ఆక్సిడెంట్ చేసిన లారి ని ఆపి ఆందోళన చేపట్టారు స్థానికులు. ఆ సమయంలో అక్కడకు వెళ్లిన అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్ మానవత్వం తో ఆలోచించి ముందు బాధితుడికి వైద్యం చేయించండి అంటూ తన వంతు సాయంగా 20వేల రూపాయలు ఇస్తున్నాను ఎవరికి తోచిన సాయం వారు చేయండి ఆనడంతో అక్కడే ఉన్న ఉప్పలగుప్తం ఎమ్మార్వో 10 వేలు, ఎస్ఐ ఉప్పలగుప్తం 10వేలు ,స్థానిక నాయకులతో పాటు అందరూ ఎవరికి తొసిన సాయం వారు చేసి రెండు లక్షల కు పైగా డబ్బులు పోగుచేసి గాయపడిన వ్యక్తికి వైద్యం కోసం అందించారు.లా అండ్ ఆర్డర్ కాపాడటమే కాకుండా మానవత్వంతో వ్యవహరించిన సిఐ ప్రశాంత్ కుమార్ తీరును అందరూ అభినందించారు...

## కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ
## ప్రజల ఆశలను అడియాసలు చేసిన బడ్జెట్ :సిపిఎం

ఆత్మకూరు:పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లోఏపికి మళ్లీ మొండి చేయి చూపించింది. అని సిపిఎం ఆత్మకూరు పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు జరిగిన తీవ్ర అన్యాయాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ముందర కేంద్ర బడ్జెట్ కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఏ. రణధీర్ మాట్లాడుతూ ప్రత్యేకహెూదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ వంటి విభజన హామీలను పక్కన పెట్టింది. విభజన చట్టం ప్రకారం వచ్చిన ఏ జాతీయ విద్యా సంస్థకు కేటాయింపులు చేయలేదు. విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటి, ఐఐఎస్ఈఆర్, గిరిజన యూనివర్శిటీ, సెంట్రల్ యూనివర్శిటీ, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, వెనుకబడిన జిల్లాల నిధులు, రాజధాని నిర్మాణానికి నిధుల ఊసేలేదు. రాజధాని నిర్మాణానికి గతంలో ప్రకటించిన ప్రపంచ బ్యాంక్ రుణాన్నే పదే పదే ప్రస్తావించారు తప్ప కొత్తగా కేటాయింపు లేదు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులను కూడా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలి. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అన్ని పార్టీల ఎంపిలు కేంద్రాన్ని నిలదీయాలి.అయితే మరోవైపు వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు గతేడాది రూ.8,622 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత బడ్జెట్ లో రూ.3,295 కోట్లు కేటాయించింది. అంటే గతేడాది కంటే బడ్జెట్ లో రూ.5,327 కోట్లను తగ్గించింది.ఆర్భాటంగా ప్రకటించిన రూ.11,440 కోట్లు ప్యాకేజీ ప్రస్తావన లేదు. స్టీల్ప్లాంట్ ప్రయివేటీకరణ నిలుపుదల గురించి మాట్లాడకపోవడం మోసం చేయడమే. విభజన హామీల్లో భాగంగా ఉన్న కడప ఉక్కు ఫ్యాక్టరీ ప్రస్తావనా లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్ను ఈ బడ్జెట్ గాలికొదిలేసింది. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది రూ.5,512.50 కోట్లు కేటాయిస్తే, ఈసారి రూ.5,936 కోట్లు కేటాయించింది. అయితే పునరావసం, పరిహారం ప్యాకేజీ గురించి స్పందించలేదు. 55 వేల కోట్లు తాజా అంచనాలకు 33 వేల కోట్లు తగ్గింది. నిర్వాసితులకు కోత విధించడానికే ప్రభుత్వం సిద్ధపడడం దుర్మార్గం. ఏపికి కేంద్ర ప్రభుత్వం చేసిన ద్రోహంపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని కోరుతున్నాము.. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి రామ్ నాయక్, ఏ సురేంద్ర, జి నాగేశ్వరావు,వీరన్న, భాస్కర్, మండల నాయకులు మా భాష,

## బడ్జెట్‌లోఉపాధిహామీ పథకం నిర్లక్ష్యంపై మండిపడిన కాంగ్రెస్



న్యూఢిల్లీ : బడ్జెట్‌లో ఉపాధిహామీ పథకం నిర్లక్ష్యంపై కాంగ్రెస్ మండిపడింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల పరిస్థితులు దిగజారుతున్నప్పటికీ.. మోడీ ప్రభుత్వం ఈ ఏడాది ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌ను రూ.86,000 కోట్ల వద్ద నిలిపివేసిందని కమ్యూనికేషన్ ప్రతినిధి జైరాం రమేష్ ఆదివారం ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇది ఉపాధి హామీ పథకం నిజమైన కేటాయింపులు (ధరల పెరుగుదల కోసం సర్దుబాటు చేయబడిన)లో క్షీణతను సూచిస్తుందని అన్నారు. గాయానికి అవమానం తోడైనట్లు, బడ్జెట్‌లో 20శాతం గత సంవత్సరాల బకాయిలను క్లియర్ చేయడానికి చెల్లించినట్లు అంచనాలు సూచిస్తున్నాయని అన్నారు. ఇది ఉపాధి హామీ పథక పరిధిని తీవ్రంగా తగిస్తుందని, కరువు పీడిత, గ్రామీణ ప్రజలను మరింత పేదరికంలోని నెట్టివేస్తుందని అన్నారు. కార్మికులకు వేతనాల పెంపును కూడా నిరోధిస్తుందని అన్నారు. కొనసాగుతున్న ఆర్థిక సంవత్సరంలో కూడా, కనీస సగటు గుర్తించిన వేతన రేటు కేవలం 7శాతం మాత్రమే పెరిగింది. ఇది వినియోగదారుల ధరల సూచి (సిపిఐ) ద్రవ్యోల్బణం 5శాతంగా అంచనావేసిన సమయంలో అని, దీంతో ఉపాధి హామీలో వేతన స్తబ్దత జాతీయ సంక్షోభానికి దారితీస్తుందని అన్నారు. ఈ కీలక భద్రత వలయం పట్ల నిర్లక్ష్యం గ్రామీణ ప్రజల జీవనోపాధి పట్ల ఉదాసీనతను బహిర్గతం చేస్తుందని మండిపడ్డారు. 2023-24లో, ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ కోసం కేటాయింపులు రూ. 60,000 కోట్లు అయితే, అదనపు నిధులు అందించబడ్డాయి. వాస్తవ వ్యయం రూ.89,153.71 కోట్లుగా ఉన్నట్లు బడ్జెట్ నివేదిక పేర్కొంది. 2024-25లో అదనపు కేటాయింపులు జరగలేదు.

## ముద్రగడ పద్మనాభం ఇంటిపై దాడి




ప్రత్తిపాడు : మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నాయకుడు ముద్రగడ పద్మనాభం స్వగృహంలోకి యువకుడు ట్రాక్టర్ పై వచ్చి పార్కింగ్ లో కార్ వెనక బాగాన ఢీ కొట్టాడు. అనంతరం కాళీ స్థలంలో ట్రాక్టర్ తో రౌండ్స్ వేసి భీభత్సం చేసాడు. స్థానికులు యువకుడును పట్టుకొని పోలీసులకు అప్పగించారు. కిర్లంపూడి పంచాయతీ పరిధిలో జగపతి నగరం గ్రామానికి చెందిన గనిశెట్టి గంగాధర్ యువకుడు ముద్రగడ నివాసంలో తెల్లవారుజామునే ట్రాక్టర్ పై వచ్చి రాగానే గ్రౌండ్లో రోడ్డును ధ్వంసం చేసి కారు వెనుక భాగాన్ని ఢీకొట్టాడు. గంగాధర్ జనసేన పార్టీ అభిమానిగా గుర్తించారు. మాజీ మంత్రి వైసిపి నాయకులు ముద్రగడ పద్మనాభంను ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల వైసీపీ నాయకులు ముద్రగడ పద్మనాభంను కలిశారు. ముద్రగడ పద్మనాభం నివాసంపై జరిగిన దాడి జరిగిన విషయాన్ని తెలుసుకొని ముద్రగడ నివాసంలో ముద్రగడను జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు చెల్లబోయిన వేణు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీ వంగా గీత, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమికి ప్రణాళికాబద్ధంగా సేవలు అందించాలి



తిరుమల : రథసప్తమికి వచ్చే యాత్రికులకు ఉద్యోగులు సమిష్టిగా, ప్రణాళికాబద్ధంగా సేవలు అందించాలని టిటిడి ఈవో జె.శ్యామలరావు ఆదేశించారు. రథసప్తమి రోజున గ్యాలరీలలో యాత్రికులకు అందించే సేవలపై ముందస్తుగా క్షేత్రస్థాయిలో కార్యాచరణ సిద్ధం చేసుకుని సమిష్టిగా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రతి గ్యాలరీకి ఇంఛార్జితో పాటు, అన్ని శాఖల విభాగాల అధికారులకు బాధ్యతలను అప్పగించామన్నారు. పోలీసులు, విజిలెన్స్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని, ప్రతి ఉద్యోగి కూడా సంబంధిత విభాగాలతో ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించేలా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. యాత్రికులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్నదానం, పోలీసు, విజిలెన్స్, ఇంజనీరింగ్, వైద్య, ఆరోగ్య, శానిటేషన్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది ఉమ్మడి కార్యాచరణతో సేవలు అందించాలన్నారు. ఉన్నత ప్రమాణాలతో శానిటేషన్ సేవలు అందించాలని సూచించారు. అత్యవసర విభాగాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి సివిఎస్వో మణికంఠ చందోలు, టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం, ఎఫ్ఏఅండ్ సీఏవో బాలాజీ, సీఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వారానికి 120 గంటల పని.. మస్క్ సంచలన ట్వీట్



వాషింగ్టన్:ఇన్ఫోసిస్ నారాయణమూర్తి పనిగంటల పెంపు వ్యాఖ్యల వివాదం అమెరికాను తాకింది. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డీవోజీఈ) చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రముఖ బిలియనీర్ ఇలాన్‌మస్క్ ఈ విషయంలో నారాయణమూర్తి కంటే చాలా అడుగులు ముందుకు వేశారు. తాను తన డీవోజీఈ డిపార్ట్‌మెంట్ సిబ్బంది ఏకంగా వారానికి 120 గంటలు పనిచేస్తున్నామని చెప్పారు. ఇదే సమయంలో అమెరికా ఉన్నతస్థాయి అధికారులు వారానికి కేవలం 40 గంటలు మాత్రమే పనిచేస్తున్నారని అందుకే పౌరులు చెల్లిస్తున్న పన్ను సొమ్ము వృథా అవుతోందని మస్క్ తెలిపారు. ఈ మేరకు మస్క్ ఎక్స్(ట్విటర్)లో ఒక పోస్టు చేశారు. అమెరికాలో ప్రభుత్వ ఉద్యోగుల వ్యవస్థపై డీవోజీఈ చేస్తున్న ఆడిట్‌లో సంచలన విషయాలు బయట పడుతున్నాయని, ప్రజల డబ్బు ఎలా దుర్వినియోగమవుతోందో తెలుస్తోందని మస్క్ అన్నారు. అయితే డీవోజీఈ ఆడిట్‌లపై ఉద్యోగుల సంఘాలు మండిపడుతున్నట్లు తెలుస్తోంది. ఇవన్నీ రాజకీయ దురుద్దేశాలతో చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అమెరికా బ్యూరోక్రసీని సమర్థవంతంగా తయారుచేసేందుకు ట్రంప్ డీవోజీఈ చీఫ్‌గా మస్క్‌ను నియమించిన విషయం తెలిసిందే. కాగా, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు నారాయణమూర్తితో పాటు ఎల్‌అండ్‌టీ చీఫ్ సుబ్రమణియన్ తదితరులు ఎక్కువ పనిగంటల విధానమే మేలని వ్యాఖ్యానించి వివాదానికి కారణమయ్యారు. అయితే భారత ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఆర్థిక సర్వే మాత్రం 60 గంటల కంటే ఎక్కువ పనిచేస్తే ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశముందని పేర్కొనడం గమనార్హం.

# రైల్వేలకు పాత పద్దే!

## రూ.2.52 లక్షల కోట్ల నిధుల కేటాయింపు

న్యూఢిల్లీ: కొత్త బడ్జెట్‌లో రైల్వేశాఖ పద్దుల్లో పెద్దగా మార్పులేమీ రాలేదు. 2025%-%26 బడ్జెట్‌లో ఈ శాఖకు మొత్తం రూ.2.52 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రైల్వేలు మొత్తం రూ.3,02,100 కోట్ల ఆదాయం ఆర్జిస్తాయని అంచనా వేశారు. మరో 200 వందేభారత్ రైళ్లు, 100 అమృత్ భారత్ రైళ్లు, 50 నమోభారత్ రైళ్ల ప్రవేశపె ట్టేందుకు అనుమతి ఇచ్చారు. వచ్చే నాలుగేళ్ల లో మొత్తం రైల్వే మౌలిక వసతుల కల్పన కోసం రూ.4.5 లక్షల కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు బడ్జెట్ ప్రకటన అనంతరం శనివారం రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియా సమావేశంలో వెల్లడించారు.

### ఆదాయ అంచనా రూ.3 లక్షల కోట్లు

2025-26 ఆర్థిక సంవత్సరంలో రైల్వే శాఖ అన్ని మార్గాల ద్వారా రూ.3,02,100 కోట్ల ఆదాయం ఆర్జిస్తుందని అంచనా వేశారు. 2024-25 బడ్జెట్‌లో సవరించిన అంచనా ప్రకారం ఇది రూ.2,79,000 కోట్లుగా ఉంది. గత బడ్జెట్‌లో ప్రయాణికుల చార్జీల ఆదాయం 2024-25లో రూ.80,000 కోట్లు ఉండగా, 2023-24లో రూ.70,693 కోట్లు వచ్చింది. 2024-25 బడ్జెట్‌లో సరుకు రవాణా ద్వారా రూ.1,80,000 కోట్ల ఆదాయం వస్తుందని సవరించిన అంచనాల్లో పేర్కొన్నారు. 2023-24లో ఇది 1,68,199 కోట్లుగా ఉంది. రైల్వేల్లో భద్రతాపరమైన చర్యల కోసం 2024-25 ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనాల ప్రకారం రూ.1,14,062 కోట్లు ఉండగా, 2025-26 బడ్జెట్‌లో దీనిని రూ.1,16,514 కోట్లుగా అంచనా వేశారు. అయితే, ఇంతగా నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ రైల్వేలకు వస్తున్న ఆదాయంలో మాత్రం పెద్దగా పెరుగుదల ఉండటం లేదని ఇండియన్ రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్, టెలి కమ్యూనికేషన్స్ మాజీ డీజీ శైలేంద్రకుమార్ గోయెల్ చెప్పారు.




### మరో 200 వందేభారత్ రైళ్లు: రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

దేశవ్యాప్తంగా మరో 200 వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తక్కువ దూరంగల పట్టణాల మధ్య ప్రయాణించే అమృత్ భారత్ రైళ్లను మరో 100 ప్రారంభిస్తామని చెప్పారు. 17,500 కొత్త కోచ్‌ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు వివరించారు.

# ఆగ్రహం.. ఆరోగ్యానికి అనర్థం

**అంతర్గతంగా ఆరోగ్యంపై ప్రభావం.. అధ్యయనాల వెల్లడి**
**17 శాతం గుండె జబ్బులు, స్లీప్ సైకిల్‌కు అంతరాయం**
**30 శాతం వ్యాధినిరోధక వ్యవస్థ తగ్గుదల**
**సరైన పంథా, వ్యూహాలతో కోపాన్ని నియంత్రించ వచ్చంటున్న నిపుణులు**

హైదరాబాద్:భావోద్వేగాల పరంగా చూస్తే.. ఆయా సందర్భాలు, సంఘటనలను బట్టి కోపం రావడాన్ని సహజ లక్షణంగానే పరిగణిస్తుంటారు. కానీ కోపాన్ని నియంత్రించుకోవడంలో విఫలమైతే మాత్రం.. దాని పర్యవసనాలు తీవ్రంగా ఉంటున్నాయనేది అనేక ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఎవరైనా తమ కోపాన్ని ఆపుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటే.. దాని ప్రతికూల ప్రభావం వారి ఆరోగ్యంపై పడుతోందని స్పష్టమౌతోంది. ఆగ్రహాన్ని ఆపుకోలేకపోతే వివిధ రూపాల్లో ఆరోగ్యంపై ప్రభావంపడడంతో పాటు, ఏదైనా ధ్వంసం చేయాలనే ఆలోచన లేదా ఎవరిపై దాడికి పాల్పడటం, స్వీయ నియంత్రణ కోల్పోవడం, తదితర రుగ్మతలకు దారితీయడం, వ్యక్తుల మధ్య సంబంధాలు దెబ్బ తినడానికి కారణమౌతున్నట్టు నిపుణులు అంచనా వేస్తున్నారు. చిన్నచిన్న విషయాలకే కోపం రావడం వంటివి దీర్ఘకాలం కొనసాగితే.. వ్యక్తిగతంగా ఆరోగ్యంపై, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపి.. అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుందని స్పష్టం చేస్తున్నారు. ట్రాఫిక్‌లో ఇరుక్కుని వెళ్లాల్సిన ముఖ్యమైన సమావేశానికి లేదా ఫంక్షన్‌కు ఆలస్యం కావడం, చిన్న విషయానికే చిరాకు పడటం, అపరాధ భావం, కొందరిపై లేదా పరిస్థితులపై వ్యతిరేక భావం, ఏదైనా విషయమై తోటివారు, స్నేహితులు, బంధువులు, సహచరులతో భిన్నాభిప్రాయాలు ఎదురుకావడం, మానసికంగా కుంగుబాటు, కూడా కోపం రావడానికి కారణాలుగా విశ్లేషిస్తున్నారు. పలు ప్రతిష్టాత్మక సంస్థలు నిర్వహించిన అధ్యయనాల్లోనూ కోపం వల్ల ఆరోగ్యంపై పడే ప్రభావం, ఇతర అంశాలను పరిశీలించారు. కోపోద్రిక్తులు కావడం వల్ల వెంటనే గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. రక్తపోటు పెరగడం వల్ల గుండెపై (కార్డియోవాస్క్యులర్ స్ట్రెయిన్) ఎక్కువ ఒత్తిడి పెరుగుతుంది. గుండెజబ్బుల ముప్పు కూడా 19 శాతం పెరుగుతుందని హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ తన పరిశీలనలో పేర్కొంది. ఏదైనా సంఘటన లేదా కారణంతో అధికంగా ఉద్రేక పడితే.. ఆ తర్వాత రెండుగంటల వ్యవధిలోనే గుండెపోటు వచ్చే అవకాశం ఎనిమిదన్నర రెట్లు పెరుగుతుందని యూరోపియన్ హార్ట్ జనరల్ వెల్లడించింది. రక్తపోటు పెరిగిపోయి 'క్రానిక్ హైపర్‌టెన్షన్'గా మారితే హార్ట్‌స్ట్రోక్‌తో పాటు మూత్రపిండాల వ్యాధులకు దారితీయొచ్చని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. కోపంపై నియంత్రణ కోల్పోతే రోగనిరోధక సామర్థ్యం 30 శాతం తగ్గిపోతుందని పరిశోధనలు స్పష్టం



చేస్తున్నాయి. కోపానికి గురైనపుడు కొన్ని గంటల పాటు రోగనిరోధక వ్యవస్థ బలహీనమౌతుందని వెల్లడిస్తున్నాయి. 24 గంటల పాటు 'స్లీప్ సైకిల్స్'లో ఇబ్బందులు, కేవలం రెండు నిమిషాల కోపం అనేది 7 గంటల పాటు 'కోర్టిసోల్'స్థాయిల్లో పెరుగుదలకు కారణమౌతుందని హెచ్చరిస్తున్నాయి.

### ఆగ్రహం నియంత్రణకు ఏం చేయాలంటే..

కోపం వచ్చే సూచనలను ముందుగానే గమనించి.. దాని నియంత్రణకు అవసరమైన విధంగా స్పందించాలి వెంటనే ప్రతిస్పందించకుండా.. ఏం చేయాలనే దానిపై కొంత సమయమిచ్చి ఆలోచించాలి. ఒకటి నుంచి పది దాకా లెక్క పెట్టడంతో పాటు కామింగ్ బ్రీథింగ్ ఎక్సర్‌సైజులు చేయాలి కోపానికి కారణం ఏమిటో తెలియజేయాలి. అందుకు కారణమైన వ్యక్తితో కాకుండా మిత్రుడు లేదా ఆప్తులతో మాట్లాడాలి పరుగు, నడక, ఈత, యోగ వంటి ఒత్తిళ్లను తగ్గించే కార్యకలాపాలు చేయాలి ఏదైనా సంఘటనకు వెంటనే ప్రభావితమై స్పందించకుండా.. ఏం చేయాలన్న దానిపై దృష్టి పెట్టాలి.

### యాంగర్ మేనేజ్‌మెంట్ కేసులే ఎక్కువ

మా దగ్గరకు 'యాంగర్ మేనేజ్‌మెంట్'కు సంబంధించిన కేసులు ఎక్కువగానే వస్తున్నాయి. వైవాహిక బంధంలో తలెత్తే సమస్యలతో దంపతులిద్దరిలో ఎవరో ఒకరు కోపోద్రిక్తులు కావడం, రోడ్డుపై వెళు తునపుడు ఎదురయ్యే ఘటనలతో, వ్యక్తిత్వాల్లో వచ్చిన మార్పులతో ఆవేశాలు, ఇలా వివిధ కారణాలు, సంఘటనలతో ప్రభావితమై తమ ఆగ్రహాన్ని నియంత్రించుకోలేని వారు వస్తున్నారు. వారికి ఆయా సమస్యలకు అనుగుణంగా మందులు ఇవ్వడం, కౌన్సెలింగ్, యాంగర్ మేనేజ్‌మెంట్ క్లాసెస్ తీసుకుంటున్నాం. అప్పుడప్పుడు ఏదైనా సందర్భంలో లేదా ఏదైనా అనుకోని ఘటన జరిగినప్పుడు ఆగ్రహానికి గురైతే మంచిదే. కానీ ఏ చిన్న సంఘటనకైనా, చిన్నపాటి వాగ్వాదానికి ఇతరులపై కోపగించుకోవడం, రుస రుసలాడటం వంటివి చేస్తే మాత్రం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. కోపం అనేది 'నెగిటివ్ ఎమోషన్'అయినప్పటికీ.. ఆగ్రహం రావడానికి భావోద్వేగపరమైన అంశాలు మెదడుపై ప్రభావం చూపి (నెర్వస్ సిస్టమ్‌పై) శరీరంలోని అన్ని భాగాలను ప్రభావితం చేసి ఒక్కసారిగా రక్తప్రసారం పెరిగిపోతుంది. వెంటనే ఏదో రూపంలో శరీరం స్పందించేలా చేస్తుంది. మామూలుగా చూస్తే ఇదొక రక్షణ వ్యవస్థ (డిఫెన్స్ మెకానిజం)గా ఉన్నా.. ఒకస్థాయి దాటాక కోపాన్ని నియంత్రించుకోలేకపోతే దాని ప్రభావం తీవ్రంగానే ఉంటుంది. అందువల్ల కోపంపై నియంత్రణ ఎంతైన అవసరం.

### చేయకూడనివి..

అన్నింటినీ ఒకేసారి చేయా లని ప్రయత్నించొద్దు. అందుకోగలిగే చిన్న లక్ష్యాలను ముందు నిర్దేశించుకోవాలి

మనం మార్చలేని వాటిపై దృష్టి కేంద్రీకరించొద్దు. సమయాన్ని, శక్తియుక్తులను నిర్దేశిత లక్ష్యంపై పెట్టాలి. ఎవరికి వారు స్వాంతన చేకూర్చుకుంటే మంచిది ఏకాకిగా ఉన్నాననే భావన రానివ్వొద్దు. మిత్రులు, సహచరుల సహకారం, మద్దతు తీసుకోవాలి కోపాన్ని తగ్గించుకునేందుకు మద్యం, సిగరెట్, గ్యాంబ్లింగ్, డ్రగ్స్ వంటి వాటిని ఎప్పటికీ ఆశ్రయించవద్దు. ఇవన్నీ కూడా మానసికంగా మరింతగా క్షీణించేలా చేస్తాయి.

# ఏటా 10 వేల మెడికల్ సీట్లు పెంపు

**5 ఏళ్లలో 75 వేల సీట్లు**
**కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటన**
**అన్ని జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ కేన్సర్ సెంటర్ల ఏర్పాటు**
**ఈ సంవత్సరంలో 200 సెంటర్లు**
**కేన్సర్, దీర్ఘకాల రోగాల ఔషధాల చికిత్సకు వాడే 36 మందులపై కస్టమ్స్ డ్యూటీ మినహాయింపు**
**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు రూ.99,858.56 కోట్ల కేటాయింపు**

న్యూఢిల్లీ: కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు ఈసారి బడ్జెట్‌లో రూ.99,858.56 కోట్లను కేటాయించారు. గత బడ్జెట్‌లో రూ.89,974.12 కోట్లు కేటాయించగా, ఈసారి 11 శాతం మేర పెంచినట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. అలాగే దేశంలో వచ్చే ఏడాది నుంచి మెడికల్ కాలేజీలు, ఆసుపత్రుల్లో అదనంగా పదివేల సీట్లను పెంచనున్నట్లు తెలిపారు. ఈ పెంచిన సీట్ల ద్వారా వైద్య విద్యను అభ్యసించాలనుకునే వారి కల సాకారమైనట్లేనన్నారు. కాలేజీల్లో మెడికల్ సీట్ల కొరతను దృష్టిలో ఉంచుకుని కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏటా వేలాది మంది విద్యార్థులు మెడికల్ సీటు రాక.. మరో ఏడాదిపాటు వేచి ఉండాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. వీటన్నింటికీ చెక్ పెట్టేందుకు ఏడాదికి 10 వేల సీట్ల చొప్పున ఐదేళ్లలో 75 వేల సీట్లు పెంచుతున్నట్లు శనివారం నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025%-%26 వార్షిక బడ్జెట్‌లో ప్రకటించారు. తమ ప్రభుత్వం గత పదేళ్లలో 1.1 లక్షల అండర్ గ్రాడ్యుయేట్, పీజీ మెడికల్ సీట్లను అందుబాటులోకి తెచ్చిందన్నారు.

### జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ కేన్సర్ సెంటర్లు



ఇటీవల కాలంలో కేన్సర్ బారిన పడుతూ ఎంతోమంది రోగులు ఆసుపత్రుల్లో బారులుతీరుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన కేంద్రం.. ఆ రోగులకు ఉపశమనం కలిగించేందుకు మరో అడుగు ముందుకేసింది. ఇందులోభాగంగా దేశవ్యాప్తంగా డే కేర్ కేన్సర్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వచ్చే మూడేళ్లలో దేశంలోని అన్ని జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ కేన్సర్ సెంటర్లను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. 2025%-%26లో సుమారు 200 సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

### కేటాయింపులు ఇలా...

వైద్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు మొత్తం రూ.99,858.56 కోట్లను కేటాయించగా, ఇందులో వైద్య, కుటుంబ సంక్షేమ విభాగానికి రూ.95,957 కోట్లు, ఆరోగ్య పరిశోధనల విభాగానికి రూ.3,900.69 కోట్లు కేటాయించారు. 'ఆయుష్ మంత్రిత్వ శాఖకు రూ.3,992.90 కోట్ల కేటాయింపు. గత బడ్జెట్‌లో రూ.3,497 కోట్లను కేటాయించారు.. ఇప్పుడు 14.15 శాతం పెంపు. ' జాతీయ ఆరోగ్య మిషన్‌కు రూ.37,226.92 కోట్ల కేటాయింపు. గత బడ్జెట్‌లో రూ.36,000 కోట్లు. ' ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజనకు (ఏబీపీఎం-జేఏవై) రూ.9,406 కోట్లు. ' స్వయంప్రతిపత్తి గల సంస్థలకు రూ.20,046.07 కోట్లు కేటాయించారు. 2024-25లో రూ.18,978.72 కోట్లు కేటాయించారు.

### 36 మందులకు సుంకం మినహాయింపు

' కేన్సర్, అరుదైన వ్యాధులు, ఇతర దీర్ఘకాలిక రోగాలతో బాధపడేవారికి ఉపశమనం అందించేందుకు వారు వాడే మందులపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ (బీసీడీ)ని పూర్తిగా మినహా యించను న్నారు. వారు చికిత్సకు వినియోగించే 36 రకాల జీవ ఔషధాలపై ఈ మినహాయింపు వర్తిస్తుందని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. అలాగే, ఫార్మాకంపెనీలు పేషెంట్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్స్ కింద రోగులకు అందించే మరో 37 రకాల మందులతోపాటు 13 కొత్త ఔషధాలకు బీసీడీని మినహాయించనున్నారు. దీంతో ఆయా మందులను రోగులను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ' ప్రైవేట్ రంగం భాగస్వామ్యంతో దేశంలో మెడికల్ టూరిజం, 'హీల్ ఇన్ ఇండియా'ను ప్రోత్సహించడంతోపాటు, సులభతర వీసా విధానాన్ని తెస్తామని చెప్పారు. ' ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, ప్రభుత్వ మాధ్యమిక స్కూళ్లకు బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందుబాటులోకి తెస్తామని బడ్జెట్‌లో ప్రతిపాదించారు.

### మెరుగైన ఆరోగ్య జీవితం కోసం...

ఈ బడ్జెట్ మెరుగైన ఆరోగ్య జీవితాన్ని అందించేందుకు దోహదపడుతుంది. దేశంలో 200 డేకేర్ కేన్సర్ సెంటర్ల ఏర్పాటు, కేన్సర్, దీర్ఘకాల వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మందులపై కస్టమ్స్ డ్యూటీని మినహాయించడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఈ చర్యలు సంక్రమణేతర వ్యాధులపై పోరాటానికి, రోగుల జేబులపై భారం తగ్గించేందుకు దోహదపడతాయి. కొత్త విద్యావకాశాలతోపాటు ఉపాధి కల్పనకు కూడా ఈ బడ్జెట్ ఊతమిస్తుంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.),